Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..





epaper.telanganaveena.com | హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక : 194 | మంగళవారం, మార్చి 26 2024 | పేజీలు - 8 | వెల : 3 రూ/..

# భారత్‌లో విలీనం కావాలని కశ్మీర్ ప్రజల నుంచే డిమాండ్లు

## భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**కశ్మీర్,తెలంగాణ వీణ :** భారత్‌లో విలీనం కావాలని పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజల నుంచే స్వయంగా డిమాండ్లు వస్తున్నాయని భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పీవోకే ప్రజలు భారత్‌లో విలీనం అవుతారనే విశ్వాసం తనకు ఉందన్నారు. హోలీ సందర్భంగా లద్దాఖ్‌లోని లేహ్ సైనిక స్థావరాన్ని రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. సైనికులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఢిల్లీ దేశ రాజధాని, ముంబై ఆర్థిక రాజధాని అయితే లద్దాఖ్ మన శౌర్యానికి రాజధాని అని అభివర్ణించారు. కాశ్మీర్‌పై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తాను దాదాపు ఏడాదిన్నర క్రితమే చెప్పానన్నారు. ఎందుకంటే భారత్ పై దాడి చేసి ఆక్రమించుకోవాలనుకుంటే అక్కడి ప్రజలు భారత్‌లో విలీనాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. పైగా కాశ్మీర్ ప్రజలు దీనిపై గట్టిగా డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులపై ప్రభుత్వం ఏదైనా ప్రణాళిక రూపొందిస్తోందా అంటే.. ఇప్పటి వరకు ఎలాంటి ఆలోచనలు లేవన్నారు.భారత్ ఏ దేశంపైనా దాడి చేయాలనుకోవడం లేదని



స్పష్టం చేశారు. అలాగే భారత్ పై ఎవరైనా దాడి చేయాలని ప్రయత్నిస్తే వాళ్ళకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఒక్క పాకిస్తానే కాదు.. ప్రపంచంలో ఏ దేశంపైనా దాడి చేయాలనే ఉద్దేశం భారత్‌కు లేదని వివరించారు. అయితే పాక్ ఇతరుల భూభాగాన్ని ఆక్రమించినప్పటికీ పీవోకే స్వయంగా భారత్‌లో విలీనం అవుతుందని తనకు నమ్మకం ఉన్నట్లు వెల్లడించారు. భారత్ కు పొరుగువారితో మంచి సంబంధాలు ఉన్నాయి. తాము కూడా ఈ సంబంధాలను కొనసాగించాలనుకుంటున్నామన్నారు. అయితే దేశ ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టి కాదు అని వివరించారు. ఎవరైనా భారతదేశ ప్రతిష్టపై దాడి చేస్తే, దానికి తగిన సమాధానం చెప్పే శక్తి తమ దేశానికి ఉందన్నారు. ఇప్పటికిప్పుడు చైనా నుంచి ఎలాంటి ముప్పు వచ్చినా భారత్ ఎదుర్కొంటుందని ఆయన స్పష్టం చేశారు. భారతదేశం ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా ఎదిగిందని ఉద్ఘాటించారు. పొరుగు దేశాలతో స్నేహ సంబంధాలు కొనసాగించడం మంచిదని నాడు అటల్ జీ చెప్పేవారన్నారు. అయితే పొరుగు వారు ఇలా ఆలోచించరు అని వాజ్?పేయి చెప్పిన వ్యాఖ్యలను గుర్తు చేశారు.

# ఘనంగా హోలీ సంబురాలు

**హైదరాబాద్,తెలంగాణ వీణ :** తెలుగు రాష్ట్రాల్లో హోలీ సంబురాలు ఘనంగా జరుగుతున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు రంగుల జడిలో తడిసిపోతున్నారు. యువతీ యువకులు రెయిన్స్ డాన్సులు చేస్తూ ఆకట్టుకున్నారు. ఇక రాజకీయ



నాయకులు కూడా రంగులతో తడిసిపోయారు. ఇక హోలీ పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రజలందరికీ రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆప్యాయత, సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంగుల పండుగను ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.సంప్రదాయ పద్ధతుల్లో సహజ రంగులను ఉపయోగించి హోలీ పండుగను జరుపుకోవాలని సీఎం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొత్త ప్రభుత్వంలో 'ప్రజా పాలన'లో సంక్షేమం, అభివృద్ధి ఫలాలు కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సెలబ్రేషన్స్ లో భాగంగా సీఎం రేవంత్ మనవడితో కలిసి సరదాగా జరుపుకున్నారు. సంబురాల్లో సీఎం సతీమణి కూడా ఉన్నారు. ప్రస్తుతం రేవంత్ హోలీ ఫొటోలు వైరల్ గా మారాయి.ప్రతినిత్యం అధికారిక కార్యక్రమాలు, రివ్యూలు, మీటింగ్స్ తో బిజీగా ఉండే ముఖ్యమంత్రి హోలీ సంబురాలను ఇలా జరుపుకున్నారు. రంగులతోనే కాకుండా డీజే పాటలు, రెయిన్ డ్యాన్సలతో ఎంజాయ్ చేస్తున్నారు. యువకులు, వృద్ధులు, పేదలు, ధనవంతులు అందరూ కలిసి పండుగ చేసుకున్నారు.



# వచ్చే మూడు రోజులు మండే ఎండలు

**హైదరాబాద్,తెలంగాణ వీణ :** మార్చి నెల మధ్యలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. రెండుమూడు రోజుల క్రితం వరకు రాష్ట్రంలో అక్కడక్కడ తేలిపాటి వర్షాలు కురవడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. అంతలోనే తెలంగాణ వ్యాప్తంగా ఎండలు భారీగ మండుతాయని హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న వాతావరణ శాఖ వెల్లడించింది. వచ్చే 2-3 రోజులు అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. మార్చి నెలలోనే ఎండలు తీవ్ర స్థాయిలో మండిపోతున్నాయి. ప్రజలు మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు. అంతలా భానుడు మండిపడుతున్నాడు. అయితే తెలంగాణ వాతావరణ శాఖ రాష్ట్ర ప్రజలకు మరో హెచ్చరిక జారీ చేసింది. రానున్న 2-3 రోజుల పాటు పగటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని తెలిపింది. నిన్న మొన్నటితో పోల్చితే అధిక వేడి ఉంటుందని వెల్లడించింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# కాంగ్రెస్ ఆరో జాబితా విడుదల

**న్యూఢిల్లీ,తెలంగాణ వీణ :** లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఆరో జాబితాను కాంగ్రెస్ విడుదల చేసింది. ఐదుగురు అభ్యర్థులతో కూడిన జాబితాను



ప్రకటించింది. రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాలకు సంబంధించిన అభ్యర్థులను వెల్లడించింది. ఈ జాబితాలో రాజస్థాన్‌కు నలుగురు, తమిళనాడుకు ఒకరిని ప్రకటించారు. రాజస్థాన్‌లోని అజ్మీర్ స్థానం నుంచి రామచంద్ర చౌదరి, రాజ్‌సమంద్ నుంచి సుదర్శన్ రావత్, భిల్వారా నుంచి డాక్టర్ దామోదర్ గుర్జర్, కోట నుంచి ప్రహ్లాద్ గుంజాల్‌లు బరిలో నిలిచారు. వీరితో పాటు తమిళనాడులోని తిరునల్వేలి లోక్‌సభ స్థానం నుంచి న్యాయవాది సి.రాబర్ట్ బ్రూస్‌కు టికెట్ ఇచ్చారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారం చేపట్టేందుకు తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వెళ్తోంది. గట్టి పోటీ ఇచ్చే అభ్యర్థులనే బరిలోకి దించుతోంది.

# ఫోన్ ట్యాపింగ్‌లో పోలీసుల దూకుడు

## మాజీ ఇంటిలిజెన్స్ చీఫ్ కోసం వేట



**హైదరాబాద్,తెలంగాణ వీణ :** తెలుగు రాష్ట్రాల్లోపెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కీలక విషయం బయటికొస్తోంది. ఇప్పటికే ఈ కేసులో ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్‌రావు, మరో ఇద్దరు పోలీసు ఉన్నతాధికారులు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రణీత్‌రావు కస్టడీ ద్వారా కీలక విషయాలను రాబట్టడంలో దర్యాప్తు బృందం దూకుడుగా వ్యవహరిస్తోంది. అయితే ఈ వ్యవహారంలో ఏ1 నిందితుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు కోసం పోలీసులు వెతకడం మొదలుపెట్టారు. ఆయన అమెరికాలో ఉండటంతో పోలీసులకు ఒకింత కష్టమైంది. తాజాగా అందుతున్న సమాచారం మేరకు ఈ కేసులో బిగ్ అప్డేట్ వచ్చినట్లుగా తెలిసింది. ఈ కేసు వ్యవహారంలో ప్రభాకర్ రావు పోలీసు ఉన్నతాధికారికి టచ్‌లోకి వచ్చినట్లుగా సమాచారం. అమెరికా నుంచి ఓ ఉన్నతాధికారికి ప్రభాకర్ రావు కాల్ చేసినట్లు తెలుస్తోంది. క్యాన్సర్ చికిత్స కోసం తాను అమెరికాకు వచ్చానని.. జూన్ లేదా జులైలో తిరిగి హైదరాబాద్ వస్తానని ఫోన్‌లో చెప్పారని తెలుస్తోంది. ఆ ఉన్నతాధికారికి ప్రభాకర్ రావుకు మధ్య జరిగిన సంభాషణ ఇప్పుడు లీక్ అయ్యింది.

# ఆధార్ తరహాలో హెల్త్ డిజిటల్ కార్డులు

**వచ్చే జూలై నుంచి హెల్త్ ప్రోఫైల్**
**సన్మాన కార్యక్రమంలో**
**మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**

**హైదరాబాద్,తెలంగాణ వీణ :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆధార్ కార్డు తరహాలో డిజిటల్ హెల్త్ ప్రొఫై ల్ కార్డులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. వచ్చే జులై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులను ఇస్తామని రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో మంథని వైదిక సంస్థ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్‌బాబుకు సత్కార్ సభ



జరిగింది.ఈ సభలో మంత్రి శ్రీధర్‌బాబు కీలక ప్రకటన చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం, ప్రజలు గర్వించేలా పనిచేస్తామన్నారు. ఆధార్ నెంబర్ తరహాలో ఒక్కో పౌరుడికి స్మార్ట్ కార్డు వంటి హెల్త్ ప్రొ÷ల్ కార్డు ఇస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన చికిత్స అందించేందుకు వీలుగా డిజిటల్ హెల్త్ కార్డును ప్రత్యేక నంబర్‌తో అనుసంధానం చేయనున్నారు. హెల్త్ కార్డుపై ఉన్న నెంబర్ గానీ.. పేరు గానీ ఎంటర్ చేయగానే.. ఆ వ్యక్తికి సంబంధించిన వైద్య సేవల వివరాలు తెలుస్తాయన్నారు. దీని వల్ల వారు ఏ వైద్యుడిని సంప్రదించినా.. వారివారి ఆరోగ్య స్థితిగతులను వెంటనే తెలుసుకునే వీలు ఉంటుందని.. మెరుగైన వైద్యసేవలు పొందేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని చెప్పారు.

# ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడిగా బాబూమోహన్



**హైదరాబాద్,తెలంగాణ వీణ :** ప్రజాశాంతి పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా ప్రముఖ సినీ నటుడు, మాజీ మంత్రి బాబూ మోహన్‌ను ఆ పార్టీ అధినేత కేఏ పాల్ నియమించారు. బాబూ మోహన్ కొద్ది రోజుల క్రితమే ప్రజా శాంతి పార్టీలో చేరారు. బిజెపి పార్టీ పెద్దల వైఖరిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ పార్టీ తనని తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా బాబూ మోహన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చివరకు ఆయనకు అందోల్ నుంచి బీజేపీ టికెట్ ఇచ్చింది. ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన దామోదర రాజనరసింహ చేతిలో ఘోరంగా ఓటమి చెందారు.

# 17 స్థానాలకు బిఆర్ఎస్ ఎంపిక పూర్తి

**హైదరాబాద్,తెలంగాణ వీణ :**లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ దూసుకెళ్తున్నది. అన్ని పార్టీల కన్నా ముందే ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పటికే 16 స్థానాలకు అభ్యర్థులను ఖరాలు చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తాజాగా హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి కూడా అభ్యర్థిని ఖారారు చేశారు. హైదరాబాద్ నుంచి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను బరిలోకి దింపాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినథులను చర్చించిన తర్వాత కేసీఆర్ ఈ మేరకు ప్రకటించారు. దీంతో రాష్ట్రంలోని మొత్తం 17 పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఎన్నికల్లోనైనా, పార్టీ నిర్మాణంలోనైనా సామాజిక సమతూకం పాటించేది బీఆర్ఎస్ పార్టీయేనని మరోసారి నిరూపితమైంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ అన్ని వర్గాలకు అవకాశం కల్పించారు. బీసీలకు 6 పార్లమెంట్ స్థానాల్లో పోటీచేసే అవకాశాన్ని కల్పించారు. బీసీల్లోనూ మున్నూరుకాపులకు రెండు (జహీరాబాద్, నిజామాబాద్) పార్లమెంట్ స్థానాలు కేటాయించగా, చేవెళ్ల స్థానాన్ని ముదిరాజ్‌లకు, సికింద్రాబాద్‌ను గౌడ సామాజికవర్గానికి, భువనగిరి, హైదరాబాద్ స్థానాలను యా



దవులకు కేటాయించారు. మహబూబ్‌నగర్, నల్లగొండ, మెదక్, మల్కాజిగిరి స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించారు. వెలమ, కమ్మ సామాజిక వర్గానికి ఒక్కో సీటును కేటాయించారు. రిజర్వ్ స్థానాల్లోనూ సమాన అవకాశాలు కల్పించారు. ఎస్టీల్లో ఆదివాసీ, మైదాన గిరిజనులకు సమానంగా సీట్లు ఇచ్చారు. ఆదిలాబాద్ స్థానాన్ని ఆదివాసీ గోండు గిరిజనులకు కేటాయించగా, మహబూబాబాద్ స్థానాన్ని మైదాన ప్రాంత గిరిజన లంబాడా గిరిజనులకు కేటాయించటం విశేషం. ఎస్సీ నియోజకవర్గాల్లో రెండు స్థానాలను మాదిగ (నాగర్‌కర్నూల్, వరంగల్)లకు, పెద్దపల్లి లోక్‌సభ స్థానాన్ని మాల సామాజిక వర్గానికి కేటాయించారు.

# ఘనంగా అల్లు అర్జున్ అభిమానుల హెూలీ సంబరాలు

## డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డికి భువనగిరి టికెట్ కేటాయించాలి: గడ్డం రవి



**తెలంగాణ వీణ / ఉప్పల్ :** భువనగిరి పార్లమెంట్ నియోజవర్గం బిబి నగర్ లో ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ అభిమానులు ఘనంగా హెూలీ పండుగ జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అల్లుఅర్జున్ అభిమాన సంఘ రాష్ట్ర అద్యక్షులు గడ్డం రవి మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా హెూలీ పండుగ జరుపుకోవడం జరిగింది. పుష్ప సినిమాకు గాను ఉత్తమ జాతీయ నటుడిగా అవార్డు రావడం చాలా సంతోషకరం అలాగే అల్లుఅర్జున్ మామ డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి నిస్వార్థ నాయకుడు ప్రజా సేవకుడు మచ్చలేని నాయకుడు అలాంటి వ్యక్తి నేటి రాజకీయాల్లో ఉండడం ప్రజల అదృష్టమని పేర్కొన్నారు.ఎందుకంటే నేటి రాజకీయాల్లో స్వార్థం పెరిగిపోయింది డబ్బు సంపాదించాలి అధికారం సంపాదించాలి అనే సోయి తప్ప ప్రజలకు ఏంచేయాలని ఆలోచన ఎవరికీ లేదని, చంద్రశేఖర్ రెడ్డి లాంటి నాయకుడు గనుక ఎంపీ అయితే భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి అనేది శరవేగంగా జరుగుతుందని మేము విశ్వసిస్తున్నామని అన్నారు. ఆయనకు ప్రజలకు సేవ చేయాలనే స్వార్థం తప్ప మరే స్వార్థం లేదని అల్లు అర్జున్ మామ డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డికి భువనగిరి స్థానాన్ని కాంగ్రెస్ పార్టీకేటాయించాలని గడ్డం రవి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా అల్లు అర్జున్ కూడ అంచలంచలుగా జాతీయ స్థాయికి ఎదిగి ఉత్తమ కథానాయకుడు అవార్డు పొందారు. అలాంటి వారికి మామఅయినా చంద్రశేఖర్ రెడ్డి ని గెలిపించుకుంటే అల్లు అర్జున్ సహాయ సహకారాలు కూడా భువనగిరి పార్లమెంటు ప్రజలకు ఉంటాయని, రాజకీయాల్లో లేనప్పుడే ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు ప్రతి గ్రామంలో కూడా మహిళా సాధికారత కోసం తోడ్పడ్డారు. గ్రామ గ్రామానికి వెళ్లి చదువు యొక్క ఆవశ్యకతను తెలియ జేశారు.యువత, ఆడపిల్లలు చెడు దారి పట్టకుండా చదువు వైపు మళ్లించేందుకు కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేశారు. అలాంటి వ్యక్తి కనుక రాజకీయాల్లో ఉంటే ప్రభుత్వం సహకారంతో మరింత ప్రజాసేవ చేసి పేద ప్రజలకు అండగా నిలుస్తాడు. అందుకే మేమంతా కూడా కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి కి మద్దతు తెలుపుతున్నామని వెల్లడించారు.

## బోడుప్పల్ నగర పాలక సంస్థ 21 డివిజన్లో మిన్నంటిన హెూలీ సంబరాలు, పాల్గొన్న కార్పొరేటర్ భూక్య సుమన్





**తెలంగాణ వీణ / ఉప్పల్ :** బోడుప్పల్ నగరపాలక సంస్థ 21 డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ భూక్యా సుమన్ హెూలీ పండుగ సంబరాల్లో పాల్గొని ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు, డివిజన్ పరిధిలోని హెూలీ పండుగ అంగరంగ వైభవంగా, కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు, అలాగే బాలాజీహిల్స్ ఫేస్-3 చిల్డ్రన్ పార్క్ లో పిల్లలు పెద్దలు అందరూ కలిసి ఆటపాటలతో, రెయిన్ డ్యాన్సులతో, రంగులతో కలర్ ఫుల్ గా నిర్వహించు కున్నారు, ఈ కార్యక్రమాల్లో డివిజన్ నాయకులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో అంబరాన్నంటిన హెూలీ సంబరాలు



**తెలంగాణ వీణ/అచ్చంపేట:** హెూలీ సంబరాలు నల్లమలలో సోమవారం ఘనంగా జరిగాయి. అచ్చంపేట నియోజకవర్గం లోని వివిధ గ్రామాలలో హెూలీ సందర్భంగా హెూలీ వేడుకలు నిర్వహించారు.అచ్చంపేటలో వాకర్స్ క్లబ్, గిరిజన సేవా సంఘం, ఇతర యువజన సంఘాలు , రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు నిర్వహించారు. యువతీయువకులు ఉత్సాహంగా కేరింతలు కొడుతూ ఉత్సవాల్లో పాల్గొన్నారు. హెూలీ సంబురాలు అంబరాన్నంటాయి. చిన్నా, పెద్దా తేడా లేకుండా రంగులు పూసుకుంటూ వేడుకలు జరుపుకున్నారు. యువతీయువకులు డీజే పాటలకు నృత్యాలు చేశారు.

25%ూాజుూ% 01. అచ్చంపేటలో హెూలీ వేడుకలు

## హెూలీ సంబరాలలో జర్నలిస్టులు





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** హెూలీ పండుగను పురస్కరించుకొని సోమవారం భద్రాద్రి జిల్లా కేంద్రంలో వివిధ పత్రికలకు చెందిన జర్నలిస్టుల మిత్రులు రంగుల పండుగలో పాల్గొని ఆనందంలో మునిగితేలారు. ఉదయం 6 గంటల నుండి జిల్లా కేంద్రంలోని మన ప్రాంతాలలో చిన్నారుల నుండి మొదలుకొని పెద్దల వరకు హెూలీ వేడుకలను ఘనంగా జరుపుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రైటర్ బస్తి గొల్లగూడెం ఏరియా మధుర బస్తి మేదర బస్తి గణేష్ టెంపుల్ బస్టాండ్ చౌరస్తా రామవరం ఏరియా పోస్ట్ ఆఫీస్ సెంటర్ సింగరేణి ప్రధాన కార్యాలయం ఏరియాతో పాటు పలు ప్రాంతాలలో ప్రజలందరూ హెూలీ సంబరాలలో పాల్గొని రంగులు చల్లుకొని ఆనందంతో కేరింతలు కొట్టారు. ఈ హెూలీ వేడుకల్లో ప్రజా ప్రతినిధులు అధికారులు మీడియా మిత్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎస్.జి.ఎఫ్ ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో శ్రీరామభక్తులకు సేవలు

### - మజ్జిగ ఫ్రూట్స్ పంపిణీ





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం శ్రీ రామ భక్తులకు సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కొత్తగూడెంలోని శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవాలయం నుంచి శ్రీరామనవమి సందర్భంగా తలంబ్రాలు తీసుకొని భద్రాచలం వెళ్లే భక్తులకు ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉమెన్స్ గిల్డ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో సింగరేణి గెస్ట్ హౌస్ రోడ్డు ఎదురుగా పోచమ్మ గుడి వద్ద (నియర్ సెంట్రల్ పార్క్) వద్ద మజ్జిగ ప్యాకెట్లను, అరటి పళ్ళు పంపిణీ చేయడం జరిగింది. మత సామరస్యం వెల్లి విరిసే విధంగా తొలిసారిగా ఉమెన్స్ గిల్డ్ ఈ కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఎస్ జి ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాసీంల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ నూరి మెహరున్నిసా, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్వేతా, కోశాధికారి సోనా,జిల్లా ముఖ్య సలహాదారులు ఐసిడిఎస్ సిడిపిఓ కనకదుర్గ, ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ స్కూల్ హెచ్ఎం, ఉమెన్స్ గిల్డ్ ముఖ్య సలహా దారు ఎం.జ్యోతిరాణి, ఎస్ జి ఎఫ్ కల్చరల్ విభాగం కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్, ముఖ్యప్రతినిధులు విజయ్ కుమార్, జానకి, కళ్యాణి, బొడ్డు కవిత, ఉమా, అంజమ్మ, శ్రీలత పాల్గొన్నారు.

## బిజెపి నాచారం డివిజన్ ఇంచార్జిగా మల్లెల నర్సింగ్రావు



తెలంగాణ వీణ/నాచారం: నాచారం డివిజన్ బిజెపి ఇంచార్జి గా బిజేపి సీనియర్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్గావు నియమితులయ్యారు. ఈ మేరకు బూత్ స్థాయి అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జిల సమావేశంలో మల్లెల నర్సింగ్రావును పార్టీ శ్రేణులు నియమించారు. దీంతో నూతన ఇంచార్జి మల్లెల నర్సింగ్రావుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లెల నర్సింగ్గారావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఇటల గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రకాష్, బిజెపి కార్యవర్గ సభ్యులు పద్మారెడ్డి, అధికార ప్రతినిధి గోపాల్ గౌడ్, కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, అనిత, నవీన్, చంద్రమౌళి, అశోక్, రాజి రెడ్డి, మంజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## శ్రీ రమా సహిత సత్య నారాయణ స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వాన వేడుకలో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





**తెలంగాణ వీణ / ఉప్పల్** రామాంతపూర్ డివిజన్ ,శ్రీ రమా సహిత సత్య నారాయణ స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవ వేడుక శ్రీ స్వామీ వారి కళ్యాణ వేడుకలో శాసన సభ్యులు బండారి లక్ష్మా రెడ్డి మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు తో కలిసి పాల్గొన్నారు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియొజకవర్గ ప్రజలందరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమం లో ఆలయ కమిట్టి సభ్యులు బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,కొప్పు నర్సింగ్ రావు , సురం శంకర్ ,చాంద్ పాషా, శంకర్ ,వెంకట్ రెడ్డి ,ప్రశాంత్ గౌడ్,జెసిబి రాజు , కుర్నా లక్ష్మి బాయి ,అనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు,

## మెట్రిక్ హాస్పిటల్ లో ఇబ్రహీం అబ్ ఖాన్ ను పరామర్శించడం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ / ఉప్పల్ :** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఈర్షద్ ఖాన్ తాత ఇబ్రహీం అబ్ ఖాన్ రామాంత పూర్ మాట్రిక్స్ హాస్పిటల్ లో సర్జరీ కావడంతో హాస్పిటల్ వెళ్లి పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,

## హెూళీ పండుగ సందర్భంగా మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, వసంత రుతువు ను ఆహ్వానం పలుకుతూ హెూళీ సంబరాలు,



**తెలంగాణ వీణ / ఉప్పల్** హెూలీ సందర్భంగా సోమవారం మల్కాజ్గిరి టీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిటి లక్ష్మారెడ్డి, ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి నివాసంలో హెూలీ సంబరాలలో పాల్గొన్నారు, అనంతరం మేడ్చల్ నియోజకవర్గం లోని కొంపల్లిలో సుశాంత్ రెడ్డి ఆహ్వానం మేరకు హెూలీ ఉత్సవ్ వేడుకల్లో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,

ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వసంతానికి స్వాగతం పలుకుతూ వచ్చిన ఈ హెూలీ మీ జీవితంలో మరిన్ని రంగులు అద్దాలని ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య రంగుల పండుగ సంబరాలను జరుపుకోవాలని కోరుకుంటూ.

ప్రతి ఒక్కరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు..

## హెూలీ శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ / ఉప్పల్** ఉప్పల్ నియోజ వర్గం ప్రజలకు హెూలీ శుభాకాంక్షలను తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఆప్యాయత, ప్రేమ, సంతోషాల హరివిల్లు హెూలీ ప్రతి ఒక్కరి జీవితం ఆనందాలతో నిండాలన్న ఆకాంక్ష హెూలీ ఈ హెూలీ పండుగ వేళ ప్రతి ఇంటా సంతోషాల సప్త వర్ణాల హరివిల్లు వెల్లివిరియాలని నిండు మనసుతో కోరుకుంటున్నట్లు తెలిపారు.

## కార్పొరేటర్ నివాసంలో హోలీ సంబరాలు



**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి...** ప్రజలు జీవితం అన్ని రంగులు కలిసి ఆనందంగా ఉండాలని ఆశిస్తున్నట్లు మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తెలిపారు. సోమవారం హోలీ పండుగ సందర్భంగా మౌలాలి కార్పొరేటర్ నివాసంలో హోలీ సంబరాలను నిర్వహించారు. కార్యకర్తలతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ దంపతులు సునీత చంద్రశేఖర్ యాదవ్

## అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన వితరణ



**, తెలంగాణ వీణ,మల్కాజిగిరి ..**
ఉత్తర నక్షత్రాన సోమవారం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా, మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ చౌరస్తాలో శ్రీధర్మశాస్త్ర సేవా సమాజం ఆధ్వర్యంలో, జంగాల శ్రీరామ్ యాదవ్, శ్రీ ధర్మశాస్త్ర సేవా సమాజం సభ్యులు ఉదారి సత్యనారాయణ యాదవ్, కుమ్మరి రాజు, సక్కురి భాస్కరరావు, రవికుమార్, వెంకటేష్ ,విగ్నేష్ గౌడ్, గోల్డ్ శీను, రవికుమార్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్ లా సహకారంతో అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సమాజం ప్రతినిధులు,ఉదారి సత్యనారాయణ యాదవ్, కుమ్మరి రాజు సత్యనారాయణ, రవికుమార్, వెంకటేష్ , అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో ఉదారి సత్యనారాయణ యాదవ్,కుమ్మరి రాజు, సత్యనారాయణ, రవికుమార్, వెంకటేష్, వెంకటరమణ, విగ్నేశ్వర్ గౌడ్, సురేష్, శ్రీధర్, జనగే అశోక్ , అప్పాల శ్రీనివాస్, మధు గౌడ్, నాగరాజ్, తో పాటు మానవసేవే మాధవసేవ ప్రతినిధులు కృష్ణ, మహేష్ , జగన్, సతీష్ , తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

కాంగ్రెస్ నేత సతీష్ మాదిగ



**తెలంగాణ వీణ/అచ్చంపేట:**
రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ లో కాంగ్రెస్ జెండా ఎగడం ఖాయమని కాంగ్రెస్ నేత సతీష్ మాదిగ అన్నారు. భాజపా కార్యవర్గ సభ్యుడుగా సతీష్ మాదిగ ఉన్న మంత్రులుజూపల్లి కృష్ణారావు ,దామోదర రాజనర్సింహ,నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు .అనంతరం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా మాదిగలను సంఘటితం చేసి కాంగ్రెస్ నుగెలిపించడానికి కృషి చేస్తానని సతీశ్ అన్నారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో అచ్చంపేటలో భాజపా అ భ్యర్థిగా పోటీ చేశానని, ఆ పార్టీ అనుసరిస్తున్న విధానాలు నచ్చక కాంగ్రెస్లో చేరినట్లు తెలిపారు.

## బిజెపిలో చేరిన గాలి జనార్ధన్ రెడ్డి

**బెంగళూరు,మార్చి25:** మూడోసారి అధికారం దక్కించుకోవాలని బిజెపి..లోక్ సభ ఎన్నికల్లో పక్కా వ్యూహంతో అడుగులేస్తోంది. ఈ క్రమంలో పలువురు ముఖ్య నేతలను పార్టీలో చేర్చుకుంటున్నారు. ఇప్పటికే పలువురు ఇతర పార్టీల నాయకులు బిజెపిలోకి వెళ్లి కండువా కప్పుకున్నారు. తాజాగా కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి సొంత గూటికి వెళ్తున్నట్లు స్పష్టం చేశారు. సోమవారం మల్లేశ్వరంలోని బిజెపి కార్యాలయంలో రాష్ట్ర నేతల సమక్షంలో గాలి జనార్ధన్ రెడ్డి కమలం పార్టీలో చేరబోతున్నానని వెల్లడించారు.
తన పార్టీ.. కల్యాణ రాజ్య ప్రగతి పక్ష(కేఆర్పీపీ)ని బిజెపిలో విలీనం చేయనున్నట్లు ఆయన తెలిపారు. తనతోపాటు పార్టీ నేతలంతా బిజెపిలో చేరుతారని చెప్పారు. ఇటీవల ఢిల్లీలో హోంమంత్రి అమిత్ షాని కలిశారు. ఈ సందర్భంగా బిజెపిలో తన పార్టీ విలీన అంశంపై అమిత్ షాతో ఆయన చర్చించినట్లు తెలుస్తోంది.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు








**తెలంగాణ వీణ - కూకట్ పల్లి....** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని కిందికుంట పార్క్ లో పిక్సెల్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో, ఏర్పాటు చేసినటువంటి ఉచిత వైద్య శిబిరాన్ని ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించిన హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు,
ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ,పిక్సెల్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో, ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే కాంక్ష చాలా గొప్పదని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కొనియాడారు. ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ఉపయోగకరమని వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని. తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చన్నారు. చాలామంది పేదలు అనారోగ్యానికి గురైనా, ప్రైవేట్ దవాఖానల్లో మెరుగైన వైద్యం చేయించుకునే స్థితిలో లేని వారందరికీ నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్లు అబ్దుల్ రషీద్, కృష్ణ, పూజిత, షబ్బీర్ మరియు కిందికుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## బాధిత హిందువులను పరామర్శించిన రేవల్లి రాజు





**తెలంగాణ వీణ / ఉప్పల్** ఆదివారం రాత్రి బోడుఉప్పల్ చెంగిచర్ల గ్రామంలో పవిత్రమైన హిందువుల పండుగ హోలీ సందర్భంగా కొందరు అల్లరి మూకలు హిందూ బంధువులపై దాడి చేసిన సందర్భంగా బాధిత హిందూ బంధువులను పరమశించి వారికి ధైర్యాన్ని మరి భరోసా ఇవ్వడం జరిగింది, అనంతరం దాడి చేసిన అల్లరి ముఖా ల పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరడమైనది లేనియెడల ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించడమైనది, ఈ కార్యక్రమంలో బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జ్ రేవెల్లి రాజు బిజెపి తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్ బిజెపి హిందూ బంధువులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి ఉత్తరా నక్షత్ర జన్మదినం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు





**తెలంగాణ వీణ - కూకట్ పల్లి...** సోమవారం కూకట్ పల్లి వివేకా నందనగర్ కాలనీలో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో స్వామి వారి ఉత్తర నక్షత్ర జన్మదినాన్ని పురస్కరించుకుని, ఏర్పాటు చేసిన పూజా మహో త్సవంలో దేవాలయ ధర్మ కర్త, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అర్చకులుయోగేశ్వర శర్మ ఆధ్వర్యంలో, ఏకాదశ రుద్రాభిషేకం నిర్వ హించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ. ప్రతి సంవత్సవం ఉత్తర నక్షత్ర జన్మదినాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని, దేవాలయంలో జరిగే పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని, అయ్యప్ప స్వామి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉంటాయని, ప్రతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క భక్తుడికి పూజ కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారులు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# శుక్రవారం రోజు హుండీ లెక్కింపు చేయాలనే నోటీసుపై మండిపడుతున్న భక్తులు

### నాచారం శ్రీ మహాకాళి సహిత మహాకాళేశ్వర దేవస్థానం ఈవో రమాదేవి నిర్ణయం పై భక్తుల విమర్శలు

**తెలంగాణ వీణ/ నాచారం:**నాచారం డివిజన్ పరిధి ప్రధాన రోడ్డు పై ఉన్న ఎంతో మహిమ కల్గిన శ్రీ మహాకాళి సహిత మహాకాళేశ్వర దేవస్థానం లో ఈనెల 29 తేదీ శుక్రవారం హుండీ లెక్కింపు ఉంటుందని ఆలయ ఇంచార్జ్ ఈవో రమాదేవి బోర్డును ఏర్పాటు చేయడం పై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆమె తీసుకుంటున్న అనేక నిర్ణయాలు భక్తులకు ఇబ్బంది కలిగే విధంగా ఉన్నాయని ఆరోపించారు .ఈ ఆలయం ఏర్పాటు నుండి ఇప్పటివరకు ఎంతో లక్ష్మిప్రదంగా చూసుకుంటారని శుక్రవారం, మంగళవారం లలో హుండీ లెక్కింపు చేయడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం, మంగళవారాలల్లో ఆలయ చరిత్రలో ఇప్పటివరకు హుండీ లెక్కింపు జరగలేదని ఇంచార్జ్ ఈవో రమాదేవి దృష్టికి తీసుకువెళ్లిన లెక్కచేయకుండా ఒంటెద్దు పోకడలతో ఆలయ ప్రతిష్టకు భక్తుల మనోభావాలను దెబ్బతీయడం కోసమే భక్తులు వద్దు అని చెప్పిన వినకుండా లెక్కింపు ఏర్పాటు చేయడం పట్ల భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా అమ్మవారి ఆలయం కాబట్టి శుక్రవారం, మంగళవారం ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో ఉంటారు. అలాంటప్పుడు హుండీ లెక్కింపుతో భక్తులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని వెంటనే ఉన్నత అధికారులు స్పందించి శుక్రవారం, మంగళవారం కాకుండా మరి ఇతర రోజులలో ఉండి లెక్కింపు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.
...........ఇన్చార్జి ఈవో రామదేవి తీసుకుంటున్న నిర్ణయాలపై దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు



.....భక్తుల మనోభావాలకు దేవాలయ నిబంధనలకు విరుద్ధంగా ఒంటెద్దు పోకడలకు పోతున్న మహాకాళేశ్వర స్వామి దేవాలయ ఇన్చార్జి ఈవో రమాదేవి పై పలువురు భక్తులు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దేవాలయంలో పనిచేయు స్వీపరు, పరిచారకులకు నెల పోయిన తర్వాత 25 రోజులకు వేతనాలు ఇస్తున్నారని,, భక్తులను దాతలను ఆమె దుర్భాషలాడుతున్నారని దీనితో రోజురోజుకు భక్తుల సంఖ్య తగ్గిపోతుందని కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా అభిషేకము జనరల్ రసీదు ఇతర పూజ టికెట్లు అయిపోయినందున భక్తులు ఇబ్బందికి గురయ్యారని దీంతో ఎంతో మంది తిరిగి వెళ్లిపోవడం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.
శివరాత్రి ఎంతో ముఖ్యమైన రోజు అని ఆరోజు ఎమ్మెల్యే, కార్పొరేటర్ వచ్చినా కూడా ఈవో రాలేదని ఆరోపించారు. ఆమె విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తూ ఆలయానికి రావడం లేదని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆమె తీసుకుంటున్న నిర్ణయాలపై తగు నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలని పలువురు భక్తులు వినతిపత్రంలో పేర్కొన్నారు.

## 2031 నాటికి ఎగువ మధ్య ఆదాయ ఆర్థిక వ్యవస్థగా ఎదగనున్న భారత్



**హైదరాబాద్ :**రానున్న ఆర్థిక సంవత్సరంలో భారత్ ఎకానమీ 6.8 శాతం వృద్ధి రేటు సాధిస్తుందని రేటింగ్స్ ఏజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. 2031 నాటికి భారత్ ఎగువ మధ్య ఆదాయ ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని పేర్కొంది. భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు చేపట్టే చర్యలు, సంస్కరణల వెన్నుదన్నుతో 2031 నాటికి భారత్ ఈ కీలక మైలురాయిని అధిగమిస్తుందని క్రిసిల్ అంచనా వేసింది.పస్తుత ఆర్థిక సంసత్సరంలో అంచనాలకు మించి 7.6 శాతం వృద్ధితో దేశ జీడీపీ 2025 ఆర్థిక సంవత్సరంలో 6.8 శాతం వృద్ధి సాధించే అవకాశం ఉందని క్రిసిల్ ఇండియా అవుట్‌లుక్ నివేదిక పేర్కొంది. 2025 నుంచి 2031 వరకూ ఏడు సంవత్సరాల్లో భారత్ ఎకానమీ 5 లక్షల కోట్ల డాలర్లను దాటి 7 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని అంచనా వేసింది.రాబోయే 7 ఏండ్లలో భారత్ ఈ ఘనతను సాధిస్తుందని పేర్కొంది. ఈ కాలంలో భారత్ సగటు వృద్ధి 6,7 శాతంతో ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని క్రిసిల్ నివేదిక స్పష్టం చేసింది. 2031 నాటికి భారత్ ఎగువ మధ్య ఆదాయ గ్రూప్‌లో చేరుతుందని, అప్పటికి దేశ తలసరి ఆదాయం రూ. 3,73,500కు చేరుతుందని పేర్కొంది.

## ఉద్యోగులను స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని కోరుతున్న ఐబీఎం



**హైదరాబాద్ :**ఉద్యోగుల సంఖ్యను కుదించాలని యోచిస్తున్న ఐబీఎం ఉద్యోగులను స్వచ్ఛందంగా రాజీనా మా చేయాలని కోరుతోంది. కంపెనీలో పని చేయాలని కోరుకోని వారు స్వచ్ఛందంగా తప్పు కోవచ్చని ఐబీఎం చెబుతోంది. ఐబీఎం నుంచి బయటకు వెళ్లాలని కోరుకోని ఉద్యోగులను మాత్రం కంపెనీ తొలగించాలని అనుకోవడం లేదని ఓ వార్తా కథనం వెల్లడించింది.ఉద్యోగుల సంఖ్యను కుదించే క్రమంలో ఐబీఎం ధోరణిలో మార్పు కనిపిస్తోంది. స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని భావించే ఉద్యోగులు ముందుకు రావాలని ఐబీఎం కోరుతోంది. ఉద్యోగుల సంఖ్యను తగ్గించే క్రమంలో కంపెనీ చే పట్టే చర్యల్లో ఇది ఓ భాగమని చెబుతున్నారు. ఐబీఎం ఈ చర్యను రిసోర్స్ యాక్షన్‌గా అభి వర్ణిస్తోంది.గత నెలలో నాలుగో త్రైమాసిక ఎర్నింగ్స్ కాల్ సందర్భంగా స్వచ్ఛంద రాజీనామాల ప్రతిపాదనపై కంపెనీ సంకేతాలు పంపింది. కంపెనీని వీడటం ఇష్టం లేని వారిని లేఆఫ్స్‌తో తొలగించడం కంటే స్వచ్ఛందంగా తప్పుకునే ఉద్దేశం ఉన్న ఉద్యోగులను గుర్తించాలనే ఉద్దేశంతో ఐబీఎం ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చింది. అయితే స్వచ్ఛంద రాజీనామాల పేరిట ఎంత మంది ఉద్యోగులను కంపెనీ టార్గెట్ చేసిందనే వివరాలు వెల్లడికాలేదు.

## భారీ నష్టాలతో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్‌లు



**హైదరాబాద్ :**అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల మధ్య బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలతో ప్రారంబ మయ్యాయి. ఉదయం 11:15 గంటల సమ యంలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 201 పాయింట్ల నష్టంతో 73,475 వద్ద ట్రేడవుతోంది. అదేవిధంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 83 పాయింట్లు తగ్గి 22,272 దగ్గర కొనసాగుతోంది.సెన్సెక్స్-30 సూచీలో రిలయన్స్, ఎల్ అండ్ టీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, టాటా మోటార్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎస్‌బీఐ, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు లాభాల్లో ట్రేడవు తున్నాయి.
టెక్ మహీంద్రా, టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్, హెచ్‌యూఎల్, పవర్‌గ్రిడ్, టైటన్, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టాల్లో నడుస్తున్నాయి.అమెరికా మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలతో ముగియడం, ఇవాళ ఆసియా- పసిఫిక్ ప్రధాన సూచీలూ కూడా ప్రతికూలంగానే ఉండటం, బిట్‌కాయిన్, బంగారం ధరలు రికార్డు గరిష్ఠాలకు చేరడం దేశీయ స్టాక్ మార్కెట్‌లపై ప్రభావం చూపింది. విదేశీ సంస్థాగత మదుపర్లు మంగళవారం నికరంగా రూ.574.28 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.1,834.61 కోట్ల స్టాక్స్‌ను కొన్నారు.

## 3 లక్షల కోట్లకు మీడియా ఎంటర్‌టైన్‌మెంట్



**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగం అంచ నాలకుమించి రాణి స్తున్నది. 2023లో 8.1 శాతం వృద్ధితో రూ.2.32 లక్షల కోట్లకు చేరుకోగా, ఈ ఏడాది రూ.2.55 లక్షల కోట్లకు చేరుకుంటు ందని ఫిక్కీ, ఈవై మంగళవారం విడుదల చేసిన నివేది కలో పేర్కొంది. వచ్చే ఏడాది చివరినాటికి ఈ రంగం రూ.3 లక్షల కోట్లు దాటనున్నదని అంచ నావేస్తున్నది.డిజిటల్ మీడియా జోషే కారణం. 2022లో రూ.70,900 కోట్లుగా ఉన్న టెలి విజన్ రంగం ఆ తర్వాతి ఏడాదిలో 1.83 శాతం తగ్గి రూ.69,900 కోట్లకు పడిపోయింది. అలాగే 2023లో రూ.65,400 కోట్లుగా ఉన్న డిజిటల్ మీడియా రంగం అంచనావేస్తున్నది.

# సైబర్ దాడితోనే ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సర్వీసులు డౌన్..?!

**న్యూఢిల్లీ :**ప్రపంచవ్యాప్తంగా మంగళవారం వాట్సాప్ మినహా మెటా సేవలన్నీ నిలిచిపోయాయి. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, థ్రెడ్ సేవలు ప్రభావితమయ్యాయి. భారత్‌తో పాటు పలు దేశాల్లో దాదాపు గంటన్నర వరకు వినియోగదారులు మెటా సర్వీసెస్ నిలిచిపోవడంతో ఇబ్బందులకు గురయ్యారు. సోషల్ మీడియా అకౌంట్లు పని చేయకపోవడంతో ఏం జరుగుతుందో తెలియక ఆందోళన చెందారు.ప్రస్తుతం సేవలు పునరుద్ధరించినా.. సర్వీసులు నిలిచిపోవడానికి మెటా కంపెనీ ఇప్పటి వరకు ఖచ్చితమైన కారణాలను మాత్రం వెల్లడించలేదు. సర్వీసులు నిలిచిపోయిన సమయంలో యూజర్స్ టైమ్‌లైన్ రిఫ్రెస్ కాకపోవడంతో పాటు చాలా అకౌంట్లు ఆటోమేటిక్‌గా లాగ్ అవుట్ అయ్యాయి. సేవలు స్తంభించిపోవడానికి సైబర్ అటాక్ కారణంగా భావిస్తున్నారు. కొద్దిరోజుల కిందట అమెరికాలో జరిగిన సైబర్ దాడిలో ఈ అంతరాయం సైతం భాగమేనని పలువురు నిపుణులు పేర్కొంటున్నారు.చైనా హ్యాకర్ల హస్తం..!భారత్‌లో కేవలం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మెస్సేంజర్, థ్రెడ్స్ సేవలు నిలిచిపోయినప్పటికీ.. అమెరికాలో ఇతర కంపెనీలకు చెందిన సేవలను సైతం స్తంభించాయి. ఈ అంతరాయం వెనుక సైబర్ దాడి జరిగినట్లుగా అనుమానిస్తున్నారు. డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. ఇటీవల అమెరికాలో హెల్త్‌కేర్ సిస్టమ్‌పై సైబర్ దాడి జరిగిందని, ఆ తర్వాత చాలా ఆసుపత్రులు ప్రజల మెడిక్లెయిమ్‌లను బిల్లు చేయలేకపోయిన విషయం తెలిసిందే.హెల్త్‌కేర్ పేమెంట్ సిస్టమ్‌పైనే ఈ దాడి జరిగింది. ఈ దాడి ఘటన అనంతరం మెటా సర్వీసులకు అంతరాయం కలుగగా.. సైబర్ దాడితో ముడిపడి ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. హెల్త్‌కేర్ పేమెంట్ సిస్టమ్‌పై సైబర్ దాడి నేపథ్యంలో అమెరికాలో




సేవలు కుప్పకూలిపోయాయి. ఈ దాడిలో చైనీస్ హ్యాకర్ల హస్తం ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు.

# దేశీయ స్టాక్ మార్కెట్ల దూకుడు..

### 74వేల మార్క్‌ను దాటిన సెన్సెక్స్.. ఆల్‌టైమ్ హైకి నిఫ్టీ..!

**న్యూఢిల్లీ :**దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి జీవితకాల గరిష్ఠానికి చేరా యి. సెన్సెక్స్ తొలిసారిగా 74వేల మార్క్‌ను దాటింది. అదే సమ యంలో నిఫ్టీ సైతం తొలిసారిగా సరికొత్తగా రికార్డు స్థాయిలో ఆల్‌టైమ్ హైకి చేరింది. కిత్రం సెషన్‌తో పోలిస్తే బుధవారం ఉదయం స్టాక్ మార్కెట్లు నష్టాల్లో మొదలయ్యాయి. ఆ తర్వాత కొద్దిసేపటికే సూచీలు కోలుకొని లాభాల్లోకి వెళ్లాయి. చివరి వరకు అదే జోరును కొనసాగించాయి. సెన్సెక్స్ ఉదయం 73, 587.70 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఒక దశలో 73,321.48 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. ఇం( టాడేలో 74,151.27 పాయింట్ల గరిష్ఠానికి చేరుకొని సరికొత్త రికార్డును నెలకొల్పింది. చివరకు 408.86 పాయింట్ల లాభ ంతో 74,085.99 పాయింట్ల వద్ద ముగిసింది.నిఫ్టీ సైతం కి(తం సెషన్‌తో పోలిస్తే నష్టాల్లోనే మొదలైంది. 22,327.50 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభం కాగా.. ఒక దశలో 22,224.35 పాయింట్లకు పడిపోయింది. ఆ తర్వాత 22,497.20 పాయింట్ల గరిష్ఠాన్ని



నమోదు చేసి తొలిసారిగా జీవితకాల గరిష్ఠానికి పెరిగింది. చివరకు 22,497.20 పాయింట్ల లాభంతో 22,474.05 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 508 షేర్లు పురోగమించగా, 2820 షేర్లు క్షీణించాయి మరియు 53 షేర్లు మారలేదు. నిఫ్టీలో బజాజ్ ఆటో, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ మరియు ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ టాప్ లాభపడగా, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టీపీసీ, ఓఎన్‌జీసీ, బీపీసీఎల్ నష్టపోయాయి.సెక్టార్లలో బ్యాంక్ ఇండెక్స్ 1 శాతం, ఫార్మా, ఐటీ సూచీలు 0.7 శాతం చొప్పున పెరిగాయి. మరోవైపు చమురు, గ్యాస్, పవర్, రియాల్టీ 1 శాతం చొప్పున క్షీణించాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 2 శాతం క్షీణించాయి. ట్రేడింగ్‌లో దాదాపు 508 షేర్లు పురోగమించగా.. 2,820 షేర్లు క్షీణించాయి. మరో 53 షేర్లు మాత్రం మారలేదు.
నిఫ్టీలో బజాజ్ ఆటో, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ లాభ పడ్డాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టీపీసీ, ఓఎన్‌జీసీ, బీపీసీఎల్ నష్ట పో యాయి. బ్యాంక్ ఇండెక్స్ ఒక శాతం, ఫార్మా, ఐటీ సూచీలు 0. 7 శాతం చొప్పున పెరిగాయి. మరోవైపు చమురు, గ్యాస్, ప వర్, రియాల్టీ ఒకశాతం చొప్పున పతనమయ్యాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 2శాతం పడిపోయాయి.

# భారీగా పెరిగిన బంగారం ధరలు.. తులం ఎంతంటే..!

**న్యూఢిల్లీ :** బంగారం ధరలు రివ్వున దూసుకెళ్లాయి. ఈ క్రమంలోనే స్పాట్ మార్కెట్‌లో సరికొత్త రికార్డు స్థాయిని చేరా యి. మంగళవారం ఒక్కరోజే 24 క్యారెట్ తులం రేటు ఏకంగా రూ.800 ఎగబాకింది. దీంతో 10 గ్రాముల పుత్తడి విలువ దేశ రాజధాని ఢిల్లీలో ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.65,000లుగా నమోదైంది. సోమవారం ఇది రూ.64,200లుగానే ఉన్నది. అంతర్జాతీయ పరిణామాలు భారతీయ మార్కెట్‌ను ప్రభావితం చేసినట్టు తాజా ట్రేడింగ్ సరళిని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ జూన్‌లో వడ్డీరేట్లను తగ్గించబోతున్నదన్న ఊహాగానాలు పెరిగాయని చెప్తున్నారు. ఈ నేపథ్యంలోనే గత మూడు రోజుల్లో ఎంసీఎక్స్‌లో రేట్లు రూ.2, 400లకుపైగా పెరిగాయంటున్నారు.హైదరాబాద్‌లోనూ పసిడి ధరలు పరుగులు పెట్టాయి. 24 క్యారెట్ 10 గ్రాములు రూ.760 ఎగిసి రూ.64,850గా ఉన్నది. 22 క్యారెట్ రూ.700 పెరిగి రూ.59,450కి చేరింది. నిజానికి గతకొద్ది రోజులుగా బంగారం ధరలు పెరుగుతూపోతున్నాయి. ఈ నెల 2న కూడా తులం ధర రూ.930 పుంజుకున్నది. అంత



కుముందు రోజు రూ.330 పెరుగగా, వారం రోజుల్లో 24 క్యారెట్ రేటు రూ.2,020 ఎగిసింది. 22 క్యారెట్ కూడా రూ.1,860 ఎగబాకింది.వెండి ధరలూ..వెండి ధరలూ పుంజుకున్నాయి. ఢిల్లీలో కిలో ధర రూ.900 ఎగిసి రూ.7 4 ,900లను తాకింది. ఇక హైదరాబాద్‌లోనైతే రూ.1,200 ఎగబాకి రూ.78,200లకు చేరింది. సాధారణ వినియోగదారులతోపాటు ఇండస్ట్రీ వర్గాల నుంచి పెరిగిన డిమాండ్ కలిసొచ్చినట్టు ట్రేడర్లు చెప్తున్నారు. ఇక గ్లోబల్ మార్కెట్ విషయానికొస్తే.. ఔన్సు గోల్డ్ 2,110 డాలర్లుగా ఉన్నది. గత ముగింపుతో చూస్తే 1 శాతం పెరిగింది. వెండి ఔన్సు 23.88 డాలర్లు పలికింది. అంతకుముందు 23.09 డాలర్లుగా ఉన్నది. 'అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్, ఈక్విటీలు స్థిరంగా సాగుతున్నా.. ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్ల కోతలతో ఇన్వెస్టర్లు బం గా రం, వెండిపై పెట్టుబడుల దిశగా కదులుతున్నారు' అని జేఎం ఫైనాన్షియల్ ఉపాధ్యక్షుడు ప్రణవ్ మేర్ అంటు న్నా రు.దేశీయ స్పాట్ మార్కెట్‌లో బంగారం ధరలు మునుపెన్నడూ లేనివిధంగా కొత్త రికార్డు స్థాయికి చేరాయి. మంగళవారం ఢిల్లీలో 24 క్యారెట్ 10 గ్రాముల గోల్డ్ రేటు ఏకంగా రూ.65,000లు పలికింది. ఈ ఒక్కరోజే రూ.800 పెరిగింది.
-సౌమిల్ గాంధీ, హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ విశ్లేషకులుఅమెరికాలో పారిశ్రామిక మందగమనం సంకేతాలు, నెమ్మదించిన రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు బంగారం ధరల పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి.

## 650 కిలోమీటర్ల మైలేజీ చైనాకు చెందిన ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ బీవైడీ..

**న్యూఢిల్లీ :** చైనాకు చెందిన ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ బీవైడీ..దేశీయ మార్కెట్లోకి నయా మాడల్‌ను పరిచయం చేసింది. మూడు వెర్షన్లలో లభించనున్న ఈ సరికొత్త కారు ప్రీమియం ఫీచర్లు, సింగిల్ చార్జింగ్‌తో 650 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. కేవలం 15 నిమిషాల చార్జింగ్‌తో 200 కిలోమీటర్లు ప్రయాణించే ఈ మాడల్‌ను తొలుత బుకింగ్ చేసుకున్న కొనుగోలుదారులకు హెూమ్ చార్జర్, వ్యారెంటీ ప్రయోజనాలు కల్పిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. 'సీల్' ఎలక్ట్రిక్ సెడాన్ పేరుతో విడుదల చేసిన ఈ మాడల్ ప్రారంభ ధర రూ.41 లక్షలుగా నిర్ణయించిన సంస్థ..ప్రీమియం వెర్షన్ రూ.45.55 లక్షలు, సెడాన్ రకం రూ.53 లక్షలకు లభించనున్నది.

## మీ ముఖం తెల్లగా కాంతివంతంగా

# ఉండాలంటే



ఇంటిపట్టున ఉంటే ముఖం బాగున్నట్లు బయటతిరుగుతుంటే కాస్త నల్లబడుతున్నట్లు అనిపిస్తుంది. పైగా అందరూ ఎందుక అలా నల్లపూస వైపుతున్నావు అని కామెంట్ చేసిన చాలా బాధనిపి స్తుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఉద్యోగాలని, చదువులని బయటకు వెళ్లని తప్పని స్థితి అలాంట ప్పుడు మన ఇంట్లో ఉండే ఈ చిట్కాలతో ముఖాన్ని కాంతివంతంగా చేసుకోవచ్చు అవేమిటో చూస్తేద్దామా టేబుల్ స్పూను పంచదార పొడిలో స్పూను వేడినీళ్లు పోసి కలపాలి. దీన్లో రెండు టీస్పూన్ల పచ్చిపాలు, స్పూను అలోవెరా జెల్ వేసి కలపాలి. శుభ్రంగా కడిగిన ముఖానికి ఈ మిశ్రమాన్ని రాసి మర్దన చేయాలి. పది నిమిషాలపాటు ఆరనిచ్చి కడిగేయాలి. వారానికి మూడుసార్లు ఈ ప్యాక్ వేయడం వల్ల తేమ అంది, చర్మం పట్టులా నిగారింపుతో మెరుపులీనుతూ కనిపిస్తుంది. మన కూరల్లో వాడే జీలకర్ర ముఖవర్ఛస్సుకు చాలా బాగా ఉపయోగపడుతుంది. జీకర్ర రెండు కప్పుల నీళ్లో మరిగించి ఆ నీటితో ముఖం కడుక్కుంటే వృద్ధాప్య లక్షణాలను నివారిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ 'ఈ' వృద్ధాప్యానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌ను ఎదుర్కోవడానికి యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. అంతే కాదు! జీలకర్ర గింజలు మొటిమలు, వాటి తాలుకా మచ్చలు, తామర, సోరియాసిస్ వంటి చర్మ రుగ్మతలకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది. టాక్సిన్స్‌ను కూడా తొలగిస్తుంది తద్వారా చందమామలాంటి ప్రకాశవం తమైన ముఖం మీ సొంతం అవుతుంది. మంచి ఫలితాల కోసం క్రమం తప్పకుండా చేయండి. అలాగే ముఖం అందంగా ఉన్న జుట్టు డల్‌గా ఊడిపోతున్న అందంగా కనిపించరు కదా వీటితో పాటు మీ మిమల్ని మరింత అందంగా కనిపించేలా చేసేందుకు మీ శిరోజాలను ఈ చిట్కాతో సంరక్షించుకోండి.

**జుట్టు రాలడాన్ని తగ్గించే డికాషన్....**మరుగుతున్న రెండు గ్లాసుల నీటిలో మూడు టేబుల్ స్పూన్ల టీపొడి, పది గులాబీ పువ్వులు వేసి పదినిమిషాలపాటు మరిగించాలి. తరువాత చల్లారనిచ్చి వడగట్టి డికాషన్‌ను సీసాలో పోయాలి. తలస్నానం చేసిన జుట్టుకు ఈ డికాషన్‌ను పట్టించి, టవల్ చుట్టుకోవాలి. నీటితో కడగకూడదు. ఇది కండీషనర్‌లా పనిచేసి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

## వానాకాలం నొప్పులెందుకో..

కొందరికి వానాకాలంలో కీళ్ల నొప్పులు తలెత్తుతుంటాయి. దీనికి కారణమేంటన్నది కచ్చితంగా తెలియదు. పరిశోధనల్లోనూ స్పష్టంగా బయటపడలేదు. కొన్ని పరిశోధనలు అవునంటే, కొన్ని కాదంటున్నాయి. అయితే వాతావరణంలో మార్పులు కీళ్ల నొప్పులకు కారణం కావొచ్చని నిపుణులు భావిస్తుంటారు. వానలు కురవటానికి ముందు వాతావరణంలో గాలి పీడనం తగ్గుతుంది. అప్పుడు శరీరం మీద గాలి పీడనం తక్కువగా పడుతుంది. ఫలితంగా కండరాలు, కండర బంధనాలు, కీళ్ల చుట్టూ ఉండే ఇతర కణజాలాలు వ్యాకోచిస్తాయి. దీంతో కీళ్ల మీద ఒత్తిడి పెరిగి నొప్పికి దారితీయొచ్చు. కీళ్లనొప్పులు, ఇతరత్రా దీర్ఘకాల నొప్పులతో బాధపడేవారు ఇలాంటి అసౌకర్యానికి గురవుతుంటారు. వాతావరణం సద్దుమణిగాక గాలి పీడనమూ సర్దుకుంటుంది. నొప్పులూ తగ్గుతాయి. ఇదొక్కటే కాదు, ఇతరత్రా అంశాలూ నొప్పులకు కారణం కావొచ్చు. వానలు పడుతున్నప్పుడు బయటకు వెళ్లటం కుదరకపోవచ్చు. ఎక్కువసేపు ఇంట్లోనే ఉండాల్సి వస్తుంది. ఎక్కువసేపు కదలకుండా కూర్చుంటే కండరాలు, కీళ్లు బిగుసుకుపోయి నొప్పి పుట్టొచ్చు. ఆకాశం మబ్బు పట్టినప్పుడు మూడ్ కూడా మారిపోవచ్చు. నొప్పుల వంటి ప్రతికూల అంశాల మీదికి దృష్టి మళ్లొచ్చు. నొప్పుల గురించి ఆలోచిస్తుంటే అవి మరింత ఎక్కువవుతాయి కూడా. 'వానలు పడుతున్నాయి, ఇక నొప్పులు మొదలవుతాయి' అనే భావన కూడా నొప్పులు తీవ్రం కావటానికి కారణం కావొచ్చు.

తగ్గించుకునేదెలా? పరిశోధనల్లో రుజువైనా, కాకపోయినా వాతావరణం మారినప్పుడు కీళ్ల నొప్పులు వేధిస్తుంటే ఉపశమనం కోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవటం మంచిది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. దీంతో కండరాలు, ఎముకలు బలోపేతమై కీళ్ల మీద ఒత్తిడి తగ్గుతుంది. ఒకేదగ్గర కూర్చోవటం కన్నా అటూఇటూ నడవటం మేలు. ఆరుబయటకు వెళ్లటం కుదరకపోతే ఇంట్లోనైనా నడవాలి. ట్రెడ్‌మిల్ మీద నడిచినా మంచిదే. బరువు పెరిగితే కీళ్లు, మోకీళ్లు, తుంటి మీద ఎక్కువ భారం పడుతుంది. నొప్పులూ పెరుగుతాయి. కాబట్టి అధిక బరువుంటే తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. మామూలు బరువుతో ఉంటే పెరగకుండా చూసుకోవాలి. నొప్పులు తగ్గటానికి వేడి కాపడం తోడ్పడుతుంది. గోరు వెచ్చటి నీటిని సీసాలో పోసి, నొప్పి ఉన్నచోట అద్దుకోవచ్చు. తువ్వాలును వేడి నీటిలో ముంచి, పిండి అయినా అద్దొచ్చు. వీలుంటే హీటింగ్ ప్యాడ్స్ వాడుకోవచ్చు. గోరు వెచ్చటి నీటితో స్నానం చేసినా ఉపశమనం లభిస్తుంది. ఒంట్లో నీటి శాతం తగ్గితే కీళ్ల కదలికలు సరిగా సాగవు. కాబట్టి వానాకాలమైనా తగినంత నీరు తాగాలి. రోజంగా అప్పుడప్పుడూ నీరు తాగటం మరీ మంచిది.

## జీవక్రియా వేగాన్ని...

# పెంచేదెలా?

పనులు, వ్యాయామం చేస్తున్నప్పుడే కాదు.. కూర్చున్నప్పుడు, విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు, చదువుతున్నప్పుడు కూడా ఒంట్లో కేలరీలు ఖర్చవుతాయి. ఇదో నిరంతర ప్రక్రియ. గుండె కొట్టుకోవటం, శ్వాస తీసుకోవటం వంటి పనులన్నింటికీ శక్తి అవసరం. ఇందుకోసం శరీరం కేలరీలను వినియోగించుకుంటుంది. ఇలా శరీరం నిరంతరం కేలరీలను వినియోగించుకోవటాన్ని జీవక్రియ (మెటబాలిజమ్) అంటాం. మరి దీన్ని పెంచుకునే మార్గమేదైనా ఉందా? శరీరం పనిచేయటానికి అవసరమైన కనీస కేలరీల సంఖ్యను మూల జీవక్రియా వేగం (బేసల్ మెటబాలిక్ రేట్– బీఎంఆర్) అంటారు. ఇది అందరిలో ఒకేలా ఉండదు. వయసు, ఎత్తు, బరువు, ఆడ, మగ, కండరం–కొవ్వు నిష్పత్తి, జన్యువుల వంటి వాటిని బట్టి మారిపోతూ ఉంటుంది. ఆన్‌లైన్‌లో కనిపించే చాలా బీఎంఆర్ కాలిక్యులేటర్లు హారిస్ బెనెడిక్ట్ సూత్రం ప్రకారం మూల జీవక్రియా వేగాన్ని పేర్కొంటాయి. స్మార్ట్‌వాచ్‌ల వంటివీ ఈ సూత్రం ప్రకారమే రోజుకు ఎన్ని కేలరీలను ఖర్చు చేస్తున్నామో చూపిస్తాయి. ఇలాంటి టూల్స్, పరికరాలు పేర్కొనే జీవక్రియా వేగం ఉజ్జాయింపే గానీ అదే కచ్చితమని అనుకోవటానికి లేదు. సాధారణంగా విశ్రాంతి సమయంలో నిమిషానికి ఒక కేలరీ ఖర్చవుతుందని చెప్పుకోవచ్చు. చాలామందిలో రోజుకు ఖర్చయ్యే కేలరీల్లో 60% నుంచి 70% వరకు మూల జీవక్రియా సూచికి సంబంధించిందే. మిగతా కేలరీలు నడవటం, రోజువారీ పనులు చేస్తున్నప్పుడు వినియోగమవుతాయి. అదే వ్యాయామం చేసినట్టయితే ఇంకాస్త ఎక్కువగా కేలరీలు ఖర్చవుతాయి.



**కండర వృద్ధితో పెంపు...** మూల జీవక్రియా వేగాన్ని పెంచుకోవచ్చు. ఇందుకోసం చేయాల్సిందల్లా కండరాల మోతాదును పెంచుకోవటం. శరీరం ఎక్కువ శక్తిని వినియోగించుకోవటానికి కండరాలు తోడ్పడతాయి. కండర మోతాదు ఎక్కువగా ఉంటే విశ్రాంతి సమయంలోనూ కేలరీలు అధికంగా ఖర్చవుతాయి. అందువల్ల బరువు తగ్గటానికి ప్రయత్నించేవారు కండరాన్ని కాపాడుకోవటం చాలా ముఖ్యం. బరువు తగ్గే ప్రయత్నంలో కండర మోతాదు తగ్గితే జీవక్రియా వేగమూ నెమ్మదిస్తుంది. దీంతో బరువు తగ్గటం అటుంచి, పెరిగే ప్రమాదముంది. కాబట్టి వ్యాయామం చేయటం మంచిది. ఇది కేలరీలు ఖర్చవ్వటానికే కాదు.. శక్తిని వినియోగించుకునే కండరాలు పుంజుకోవటానికీ తోడ్పడుతుంది. తగినంత ప్రొటీన్ తినటమూ ముఖ్యమే. ఇంది కండర వృద్ధికి దోహదం చేస్తుంది. అలాగే ఒత్తిడిని తగ్గించుకోవాలి. కంటి నిండా నిద్రపోవాలి.

## అల్పాహారం 8 గంటల్లోపే!



ఏం తింటున్నామనేదే కాదు, ఎప్పుడు తింటున్నామన్నదీ ముఖ్యమే. ఉదయం అల్పాహారం విషయంలో దీనికి మరింత ప్రాధాన్యముందని ఐఎస్‌గ్లోబల్ అధ్యయనం పేర్కొంటోంది. ఉదయం 9 గంటల తర్వాత అల్పాహారం చేసినవారితో పోలిస్తే ఉదయం 8 గంటల్లోపే టిఫిన్ తిన్నవారికి మధుమేహం ముప్పు 59% వరకు తగ్గుతున్నట్టు తేలింది మరి. అనారోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ చేయకపోవటం, పొగ తాగటం వంటి కారకాలు టైప్ 2 మధుమేహం ముప్పు పెరిగేలా చేస్తుంటాయి. వీటికిప్పుడు మరోటీ జోడించుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. అదే ఆహారం తినే సమయం. నిజంగానే తిండి వేళలు జీవ గడియారం (సర్కేడియన్ రిథమ్), రక్తంలో గ్లూకోజు, కొలెస్ట్రాల్ మోతాదుల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే కొన్ని అధ్యయనాలే తిండి వేళల మీద దృష్టి సారించాయి. ఈ నేపథ్యంలో ఆహార వేళల మధ్య ఎడమ, తినే సమయం, టైప్2 మధుమేహం మధ్య సంబంధాన్ని గుర్తించటానికి ఐఎస్‌గ్లోబల్ పరిశోధకులు ప్రయత్నించారు. మొత్తం 1,03,312 మంది ఆహార అలవాట్లను విశ్లేషించారు. తొలి రెండేళ్ల సగటు ఆహార పద్ధతుల ఆధారంగా ఏడేళ్లకు పైగా వారి ఆరోగ్య తీరుతెన్నులను పరిశీలించారు. వీరిలో కొత్తగా 963 మంది మధుమేహం బారినపడగా.. రోజూ ఉదయం 9 గంటల తర్వాత అల్పాహారం చేసినవారికి ముప్పు గణనీయంగా ఎక్కువగా ఉంటున్నట్టు తేలింది. శారీరకంగా చూస్తే ఇది సబబే. ఎందుకంటే అల్పాహారం మానేయటం వల్ల గ్లూకోజు, కొలెస్ట్రాల్ నియంత్రణ గతి తప్పుతుంది. ఇన్సులిన్ హార్మోన్ మోతాదులూ అస్తవ్యస్తమయ్యే అవకాశమూ ఉంది. అల్పాహారమే కాదు. రాత్రి భోజనం ఆలస్యంగా చేసేవారికీ.. అంటే రాత్రి 10 గంటల తర్వాత తినేవారికీ మధుమేహం ముప్పు పెరుగుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. తక్కువ తక్కువగా రోజుకు ఐదు సార్లు తినేవారికైతే ముప్పు తగ్గుతున్నట్టు బయటపడింది. అలాగే ఎక్కువసేపు ఉపవాసం ఉన్నవారి విషయంలోనూ ఉదయం 8 గంటల్లోపు అల్పాహారం, పెందలాడే రాత్రి భోజనం చేస్తేనే మంచి ఫలితం కనిపిస్తున్నట్టు తేలటం గమనార్హం. రోజులో తొలి ఆహారం ఉదయం 8 గంటల్లోపు, రాత్రి ఆహారం సాయంత్రం 7 లోపు చేస్తే మధుమేహం ముప్పు తగ్గటానికి తోడ్పడుతున్నట్టు ఈ అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయని పరిశోధకులు వివరిస్తున్నారు. ఇలాంటి ఆహార పద్ధతితో రొమ్ము, ప్రొస్టేట్ క్యాన్సర్ ముప్పు తగ్గుతున్నట్టూ ఐఎస్‌గ్లోబల్ గతంలో నిర్వహించిన అధ్యయనంలోనూ వెల్లడైంది. మొత్తమ్మీద మధుమేహం, ఇతర సమస్యల నివారణకు ఆహారం, జీవ గడియారం, ఆరోగ్యం మధ్య సంబంధం (క్రోనోన్యూటిషన్) బలమైన ప్రభావం చూపుతున్నట్టు రుజువవుతోంది.

## పనుల వేగంతో క్యాన్సర్ దూరం!

ఇంటిపని వేగంగా చేస్తున్నారా? షాపింగ్ మాల్‌లో చాలా బరువైన వస్తువులను మోస్తున్నారా? వేగంగా నడుస్తున్నారా? పిల్లలతో కలిసి వేగంగా ఆడుకుంటున్నారా? అయితే క్యాన్సర్ ముప్పు తగ్గించుకున్నట్టే. రోజులో అప్పుడప్పుడూ వేగంగా చేసే ఇలాంటి పనులకు సిడ్నీ యూనివర్సిటీ పరిశోధకులు పెట్టిన పేరు 'విగరస్ ఇంటర్‌మిటెంట్ లైఫ్‌స్టైల్ ఫిజికల్ యాక్టివిటీ' (వీఐఎల్‌పీఏ) అని. ఒక నిమిషం కన్నా తక్కువసేపు వేగంగా చేసే ఇలాంటి శారీరక శ్రమతో కొన్ని క్యాన్సర్ల ముప్పు 32% వరకూ తగ్గుతుండటం గమనార్హం. వ్యాయామం చేయని 22వేల మంది ఆరోగ్య సమాచారాన్ని ఏడేళ్ల పాటు పరిశీలించి శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని గుర్తించారు. శారీరక శ్రమ చేయనివారితో పోలిస్తే



## గర్భిణుల పోషణ లేవిపిల్లలకు శాపం!

పెద్దయ్యాక జబ్బుల గురించి ఆలోచిస్తుంటాం గానీ దీనికి బీజం మనం తల్లి కడుపులో ఉండగానే పడుతుంది. ముఖ్యంగా తల్లికి సరైన పోషణ లభించకపోతే పుట్టబోయే పిల్లల మీద గణనీయ మైన ప్రభావం చూపుతుంది. అయినా ప్రపంచవ్యాప్తంగా గర్భిణుల్లో పోషణలేమి ఇప్పటికీ సమస్యగానే మిగిలిపోయింది. గర్భధారణ సమయంలో తగినంత పీచు పదార్థం తీసుకోకపోతే పిల్లల మెదడులోని నాడుల పనితీరు దెబ్బతింటున్నట్టు జంతువుల మీద నిర్వహించిన అధ్యయ నాలు చెబుతున్నాయి. మనుషుల్లోనూ ఇలాంటి ప్రభావమే కనిపిస్తున్నట్టు జపాన్ పరిశోధకులు తొలిసారిగా గుర్తించారు. గర్భధారణ సమయంలో పోషణలేమికీ పిల్లల్లో నాడుల అభివృద్ధి ఆలస్యం కావటానికీ సంబంధం ఉంటున్నట్టు తమ



# మూడు నెలల్లోనే ప్రజల్లో తీవ్ర విముఖత

## : మంత్రి కొప్పుల ఈశ్వర్



**మంచిర్యాలటౌన్ :** సాధ్యంకాని హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంచిర్యాల నియోజక వర్గంలోని దండేపల్లి, లక్షెటిపేట మండలాల్లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. అదే విధంగా మంచిర్యాలలోని మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు నివాసంలో హాజీపూర్, నస్పూర్,
మంచిర్యాల పట్ట ణాల ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తాచాటాలని పిలుపునిచ్చారు. తెలంగాణ కోసమే పుట్టిన ఉద్యమ పార్టీని ప్రజలు గెలిపించుకుంటారని, ఇక్కడి ప్రజల తరపున పార్లమెంటులో గళం విప్పాలంటే కేవలం బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ అయితేనే సాధ్యపడుతుందని చెప్పారు. కార్యకర్తలు, నాయకులు పార్లమెంటు ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని, కాంగ్రెస్ మోసాలను వివరించాలని అన్నారు. పారిశ్రామిక ప్రాంతంగా పెద్దపల్లి జిల్లాకు పేరుందదని గుర్తు చేశారు.ఈ ప్రాంతంతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారం తెలిసిన వ్యక్తి అయితేనే బాగుంటుందని, అధినేత కేసీఆర్ తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన పదేళ్లలో కేసీఆర్ నాయ కత్వంలో అన్ని ప్రాంతాలు, అన్ని రంగాలు అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. అన్ని మతాల విశ్వాసా లను, మనోభావాలను కేసీఆర్ ప్రభుత్వం కాపాడిందని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు.. నామినేషన్ దాఖలు చేసిన సీఎం నితీశ్ కుమార్



**పాట్నా :** ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీహార్ సీఎం నితీశ్ కుమార్ తన నామినేషన్‌ను ఆ రాష్ట్ర అసెంబ్లీలో ఎన్నికల అధికారికి మంగళవారం సమర్పించారు. ఈ ఏడాది మే తొలి వారంలో నితీశ్ కుమార్ ఎమ్మెల్సీ పదవీ కాలం ముగియనుంది. నితీశ్‌తో పాటు రబ్రీదేవి(ఆర్జేడీ), సయీద్ షానవాజ్ హుస్సేన్(బీజేపీ), సంజయ్ కుమార్ ఝూ(జేడీ-యూ), ప్రేమ్ చంద్ర మిశ్రా(కాంగ్రెస్), సంతోష్ కుమార్ సుమన్(హెచ్ఏఎం-ఎస్), మంగళ్ పాండే(బీజేపీ), రామ్ చంద్ర పుర్వే(ఆర్జేడీ), ఖలీద్ అన్వర్(జేడీ-యూ), రామేశ్వర్ మహతో(జేడీ-యూ), సంజయ్ పాశ్వాన్(బీజేపీ) పదవీ కాలం కూడా మే నెలలో ముగియనుంది.ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వెలు వడింది. ఈ నెల 11వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల ఉపస ంహరణకు చివరితేదీ మార్చి 14. మార్చి 21వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ జరగనుంది. అదే రోజు ఫలితాలను వెల్లడించనున్నారు.ప్రస్తుతం బీహార్ అసె ంబ్లీలో ఉన్న బలబలాల ప్రకారం.. ఆరు స్థానాలను ఎన్డీఏ కూటమి కైవసం చేసుకునే అవకాశం ఉం ది. మిగతా ఐదు స్థానాలు మహాఘటబంధన్ గెలిచే అవకాశం ఉంది. జేడీ-యూకు 45 ఎ మ్మెల్యేల బలం ఉంది. అంటే ఈ పార్టీకి రెండు స్థానాలు దక్కే అవకాశం ఉంది. ఇందులో ఒకరు సీఎం నితీశ్ కుమార్. మరో స్థానం మైనార్టీ కమ్యూనిటీ నాయకుడికి వెళ్లే అవకాశం ఉంది.

# టికెట్ పెట్టిన చిచ్చు..

## మడకశిర టీడీపీలో తీవ్ర ఉద్రిక్తత!



**హైదరాబాద్ :**వచ్చే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో టీడీపీ ప్రకటించిన తొలి అభ్యర్థుల జాబితా సత్యసాయి జిల్లా మడకశిరలో చిచ్చు రేపిం ది. మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు సునీల్‌కుమార్‌కు టికెట్ ఖరారు చేయడం పట్ల అసమ్మతి చెలరేగింది. దీనిపై మడకశిర టీడీపీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, అతని అనుచరవర్గం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తిప్పేస్వామి వర్గానికే టికెట్ కేటాయించాలని ఆయన వర్గీ యులు మంగళవారం నాడు ఆందోళనకు దిగారు. ఓ కార్యకర్త ఆత్మహత్యకు కూడా యత్నించాడు. చంద్రశేఖర్ అనే కార్యకర్త ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకోబోయాడు. ఇది గమనించిన తోటి కార్యకర్తలు ఆయన్ను అడ్డుకున్నారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.మాజీ ఎమ్మెల్సీ గుం డుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్సే ఈరన్న మధ్య కొంత ్కాలంగా వర్గపోరు కొనసాగుతోంది. అయితే నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా తనను కాదని ఈరన్న కొడుకు సునీల్ కుమార్‌కు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు టికెట్ ఖరారు చేయడంతో వీరి మధ్య విభేదాలు బయటకొచ్చాయి. నిజానికి ఎస్సీ నియోజకవర్గమైన మడకశిరలో తిప్పేస్వామి ప్రభావం ఎక్కువగా ఉంది. తమ వర్గానికి టికెట్ ఇస్తే నియోజకవర్గంలో అభ్యర్థిని గెలిపించుకుని వస్తామని గతంలోనే తిప్పేస్వామి చం ద్రబాబుకు విన్నవించారు. కానీ టీడీపీ అధినేత ఈ విషయాన్ని సున్నితంగా తిరస్కరించారు. తనకు అసలే గిట్టని ఈరన్న వర్గానికి టికెట్ కేటాయించారు. దీంతో తిప్పేస్వామి, అతని అనుచరుల్లో అసమ్మతి నెలకొంది. అప్పటికే అసంతప్తితో ఉన్నా రంటే.. తన కుమారుడికి మద్దతు తెలపాలని వారం రోజుల కింద తిప్పేస్వామి ఇంటికి ఈరన్న వెళ్లే ప్రయత్నం చేశారు. అయితే తిప్పేస్వామి వర్గీయులు ఈరన్నపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెప్పులు పైకి విసిరేస్తూ గో బ్యాక్ అంటే నినాదాలు చేశారు. ఈ క్రమంలోనే అసంతప్తితో ఉన్న తిప్పేస్వామి వర్గీ యులు ఇవాళ మరోసారి రెచ్చిపోయారు.మంగళవారం తిప్పే స్వామి ఇంటికి వెళ్లి ఆందోళనలకు దిగారు. ఈ క్రమంలోనే తిప్పేస్వామి కూడా స్పందించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి అ యిన తనను సంప్రదించకుండానే అభ్యర్థిని ప్రకటించారని తిప్పేస్వామి అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యకర్తలతో మా ట్లాడిన తర్వాత తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని వెల్లడి ంచారు. కాగా, మడకశిరలో అసమ్మతి సద్దుమణిగిందని టీడీపీ అభ్యర్థి సునీల్ కుమార్ వెల్లడించడం విశేషం. టికెట్ ఆశించి రాకపోతే బాధ అనేది సహజంగా ఉంటుందని పేర్కొన్నారు.

# మల్టినేషనల్ కంపెనీ మాజీ డైరెక్టర్‌కు టోకరా..!

## రూ.4.80కోట్లు లూటీ చేసిన సైబర్ నేరగాళ్లు..!



**న్యూఢిల్లీ :**దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ వస్తున్నాయి. ఎంత అవగాహన కల్పిస్తున్నారు. ఎక్కడో ఒకచోట ఎవరూ ఒకరు సైబర్ నేరగాళ్ల బారినపడుతున్నారు. ఇందులో ప్రము ఖులు, ఉన్నత విద్యావంతులు ఉండడం గమనార్హం. తాజాగా ఓ మల్టినేషనల్ కంపెనీకి చెందిన మాజీ మేనేజింగ్ డైరెక్టర్‌ను సైతం సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టించారు. ప్రభుత్వ అధి కారుల పేరు చెప్పిన కేటుగాళ్లు ఏకంగా రూ.4.80కోట్ల మోసానికి పాల్పడ్డారు. ఈ ఘటన ఆర్థిక రాజధాని ముం బయిలో చోటు చేసుకున్నది.మల్టినేషనల్ కంపెనీకి చెందిన మాజీ ఎండీ సాహేబ్‌ను నేరగాళ్లు ఫోన్ చేసి మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడ్డారని.. ఆయనపై చర్యలు తీసుం టారంటూ బెదిరింపులకు గురి చేసి రూ.4.80కోట్లు లూటీ చేశారు. ఈ ఘటనలో థానే క్రైమ్ బ్రాంచ్‌లో కేసు నమోదైంది. అయితే, సదరు వ్యక్తులు కస్టమ్స్ అధికారులుగా చెప్పుకుంటూ కంపెనీ మాజీ ఎండీకి ఫోన్ చేశారు. తైవాన్ మార్గంలో ఓ ప్రధాన కొరియర్ కంపెనీకి చెందిన కస్టమ్స్ కార్యాలయంలో ఎండీఎంఏ డ్రగ్స్‌తో పాటు గడువు తీరిన పాస్‌పోర్టులు

# వైసీపీలోకి కాపు నేత ముద్రగడ



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు త్వరలో జరుగనున్న నేపథ్యంలో కీలక పరిణా మం చోటు చేసుకున్నది. ప్రముఖ కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభం.. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. సీట్ కేటాయింపుపై ఎటువంటి అవగాహనా ఒప్పందం లేకుండానే ముద్రగడ పద్మనాభం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలుస్తున్నది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీరు పట్ల కినుక వహించినందు వల్లే ముద్ర గడ పద్మనాభం అధికార పార్టీలో చేరుతున్నట్లు సమాచారం.పవన్ కల్యాణ్ తనను రెండు దఫాలు కలుస్తానని కబురు చేసి, తర్వాత మొహం చాటేయం పట్ల ముద్రగడ పద్మనాభం ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తున్నది. జైలులో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు బాసటగా నిలిచేందుకు ముందుకు వచ్చిన పవన్ కల్యాణ్ తీరు సరిగా లేదని ముద్రగడ భావిస్తున్నట్లు సమాచారం.

## నేలకొండపల్లిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

## : మంత్రి పొంగులేటి



**కూసుమంచి(నేలకొండపల్లి) :** ఎంతో చరిత్ర కలిగిన బౌద్ధ స్థూపం ప్రాధాన్యతను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లేందుకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపలి మండలంలో మంగళవారం పర్యటించిన ఆయన ముజ్జు గూడెం సమీపంలోని బౌద్ధ స్థూపాన్ని పరిశీలించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బౌద్ధుల పరిపాలన, వారి చారిత్రక ఘట్టానికి ఆనవాళ్లుగా మిగిలిన ఈ స్థూపం కాలక్రమంలో మరుగునపడిందన్నారు. బౌద్ధులకు నిలయంగా పాలన సాగిన కాలంలో నేల కొండపల్లికి ఎం తో గొప్ప చరిత్ర ఉందని, ఆ చరిత్రను భావితరాలు గుర్తుంచుకోవాలనే ఉద్దేశంతో 8 ఎకరాల స్థలంలో చుట్టూరా అభివృద్ధి చేసేందుకు తగిన కార్యచరణ రూపొం దించా లన్నారు.స్థూపం చుట్టూ, పరిసరాలను శుభ్రం చేయాలని, బస్టాండ్లు, రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాల్లో స్థూపానికి సంబంధించి వివరాలు తెలుపుతూ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రూ.కోటి వ్యయంతో నిర్మిస్తున్న విడిది కేంద్రాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు బౌద్ధ స్థూపం వద్ద చేపట్టిన పనులు, వాటి వివరాలను కలెక్టర్ గౌతమ్‌ను అడిగి తెలుసుకున్నారు.

## ఐరన్ లోపంతో బాధపడేవారిలో లాంగ్ కోవిడ్ లక్షణాలు

## : తాజా అధ్యయనం వెల్లడి



**ఐరన్ :**ఐరన్ లోపంతో బాధపడే వారిని లాంగ్ కోవిడ్ లక్షణాలు వెంటాడతాయని తాజా అధ్యయనం స్పష్టం చేసింది. శరీరం ఇన్ఫెక్షన్‌కు లోనయి నప్పుడు రక్త ప్రవాహం నుంచి ఐరన్‌ను తొలగి ంచడం ద్వారా శరీరం స్పందిస్తుంది. లాంగ్ కోవిడ్ లక్షణాలతో బాధపడే వారిలో విపరీ తమైన అలసట, ఎక్కువ సేపు వ్యాయామం చేయలేకపోవడం వంటి లక్షణాలను ఈ అధ్యయనం ధ్రువీక రిస్తోంది.కొవిడ్‌కు గురైన పది మందిలో ముగ్గురిలో లాంగ్ కోవిడ్ లక్షణాలు కనిపిస్తున్నాయని పలు అంచనాలు వెల్ల డిస్తున్నాయి. వీరు అలసట,
శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, కండరాల నొప్పులు, మా నసిక సమస్యలు వంటి లక్షణాలతో ఇబ్బంది పడుతున్నారు. కొవిడ్-19 బారినపడిన రెండు వారాల తర్వాత వీరి శరీరంలో ఐరన్ లెవెల్స్ విచ్చిన్నం, ఈ పోషకాన్ని శరీరం నిర్వహించే సా మర్థ్యం నిర్వీర్యం కావడాన్ని యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జి పరిశోధకులు గుర్తించారు.214 మం ది వ్యక్తులను ఏడాది పాటు పర్యవేక్షించిన అనంతరం అధ్యయనం ఈ వివరాలు వెల్లడించింది. వీరిలో 45 శాతం మంది రెండు నుంచి పది నెలల తర్వాత లాంగ్ కోవిడ్ లక్షణాలతో బాధపడినట్టు నేచర్ ఇమ్యునాలజీ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది.

# 'సందేశ్‌ఖాలీ' కేసును సీబీఐకి బదిలీ చేసిన కలకత్తా హైకోర్టు



**హైదరాబాద్ :**పశ్చిమబెంగాల్‌లోని సందేశ్‌ఖాలీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులపై దాడి కేసును కలకత్తా హైకోర్టు కేంద్ర దర్యాప్తు సంస్థకు బదిలీ చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీ కీలక నాయకుడు షాజహాన్ షేక్ కూడా సీబీఐ కస్టడీకి అప్పగించాలని బెంగాల్ పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది.రేషన్ బియ్యం కుంభకోణం కేసులో నిందితుడిగా ఉన్న షాజహాన్ షేక్ ఇంట్లో సోదాల కోసం వెళ్లిన ఈడీ అధికారుల బృందంపై జనవరి 5న ఆయన అనుచరులు దాడి చేశారు. ఈ ఘటన తర్వాత షాజహాన్ షేక్ పరారయ్యారు. ఈ క్రమంలోనే షాజహాన్‌పై అత్యాచార ఆరోపణలు చేస్తూ సందేశ్‌ఖాలీ మహిళలు చేసిన ఆందోళన తీవ్ర దుమారం రేపింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..
## 195 పాయింట్లు పడిపోయిన సెన్సెక్స్..!



**న్యూఢిల్లీ :**దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని వ్యతిరేక పవనాలు దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపాయి. సూచీలు గరిష్ఠానికి చేరుకోవడంతో కొనుగోళ్లకు దిగడంతో అస్థిరతకు గుర య్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే ఉదయం సెన్సెక్స్ 73,767.42 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత ఏ దశలోనూ స్టాక్ మార్కెట్లు కోలుకోలేదు. ఇంట్రాడేలో సెన్సెక్స్ 73,412.25 పాయింట్ల కనిష్ఠానికి పడిపోగా.. అత్యధికంగా 73,872.29 పాయింట్లకు పెరిగింది. చివరకు 195.16 పాయింట్ల నష్టంతో 73,677.13 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 49.30 పాయింట్లు పతనమై.. 22,356.30 వద్ద ముగిసింది.ట్రేడింగ్‌లో దాదాపు 1,080 షేర్లు పురోగమించగా.. 2,232 షేర్లు క్షీణించాయి. మరో 59 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో టాటా మోటార్స్,
భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఆటో, ఎస్‌బీఐ, ఓఎన్‌జీసీ టాప్ గెయినర్లు నిలిచాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ నష్టాల్లో ముగిశాయి. ఆటో ఇండెక్స్ 1.3 శాతం, పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 2.5 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, రియల్టీ ఒక్కొక్కటి 0.5 శాతం పెరిగాయి. ఐటీ, ఎఫ్ఎంసీజీ సూచీలు ఒక్కొక్కటి చొప్పున క్షీణించాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిసింది. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం పతనమైంది.

## రూ.2.6 లక్షల కోట్లకు చేరిన
### బ్యాంక్‌ల క్రెడిట్ కార్డ్ రుణాలు




**న్యూఢిల్లీ :** అన్‌సెక్యూర్డ్ రుణాలపై రిజర్వ్ బ్యాంక్ రిస్క్ వెయిటేజీ పెంచినప్పటికీ, బ్యాంక్‌ల క్రెడిట్ కార్డ్ రుణాలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్నాయి. 2024 జనవరి నెలలో బ్యాంక్‌లు క్రెడిట్ కార్డులపై ఇచ్చిన రుణాలు 31.3 శాతం పెరిగి రూ.2.6 లక్షల కోట్లకు చేరాయి. 2023 డిసెంబర్‌లో ఇవి రూ.2.5 లక్షల కోట్లు ఉన్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకూ క్రెడిట్ కార్డ్ ఎక్స్‌పోజరు 26.3 శాతం వృద్ధిచెందింది.అన్‌సెక్యూర్డ్ రిటైల్ రుణాలు బాగా పెరగడం వ్యవస్థాపర రిస్క్‌లకు దారితీస్తుందన్న ఆందోళనల్ని ఆర్బీఐ వ్యక్తం చేస్తూ బ్యాంక్‌లు, ఎన్‌బీఎఫ్‌సీలు ఇచ్చే తనఖాలేని వినియోగ రుణాలపై గత ఏడాది నవంబర్‌లో రిస్క్ వెయిట్‌ను 25 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. అంటే వాటిపై ఆర్థిక సంస్థలు అధిక కేటాయింపులు జరపాల్సి ఉంటుంది. దీంతో వ్యక్తిగత రుణాల వృద్ధి డిసెంబర్‌లో 26.6 శాతం ఉండగా, జనవరిలో 23.3 శాతానికి తగ్గింది. కానీ క్రెడిట్ కార్డు రుణాలు మాత్రం పెరుగుతూనే ఉన్నాయి.

## డిజిటల్ చెల్లింపులు ఇక సులభం..
### ఇంటర్నెట్ బ్యాంకింగ్‌కు ఇంటర్‌ఆపరబుల్
## సిస్టమ్: ఆర్బీఐ




**న్యూఢిల్లీ :** ఇంటర్నెట్ బ్యాంకింగ్ కోసం ఈ ఏడాదిలోనే ఇంటర్‌ఆపరబుల్ సిస్టమ్‌ను ప్రవేశపెడతామని రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్ వెల్లడించారు. సోమవారం ఒక సదస్సులో మాట్లాడుతూ ప్రస్తుతం ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా వ్యాపారులకు వినియోగదారులు జరిపే లావాదేవీలు పేమెంట్ అగ్రిగేటర్ల (పీఏ) ప్రాసెస్ అవుతున్నాయని, దీనికోసం బ్యాంక్ వివిధ ఆన్‌లైన్ మర్చెంట్స్ కోసం ప్రతీ పీఏతోనూ ఇంటిగ్రేట్ కావాల్సి వస్తున్నదని దాస్ తెలి పారు.అంటే ఖాతాదారుకు చెందిన బ్యాంక్, ఆయా పీఏతో ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకోవడం అవసరమని, అది లేకపోతే చెల్లింపు వ్యాపారికి చేరదంటూ ప్రస్తుత సిస్టమ్‌లో ఉన్న కష్టనష్టాలను దాస్ వివరించారు. పలు పేమెంట్ అగ్రిగేటర్లతో ప్రతీ బ్యాంకూ ఇంటిగ్రేట్ కావడం కష్టమని, అందువల్ల వినియోగదారుల చెల్లింపులు వ్యాపారులకు అందడంలో జాప్యం జరుగుతుందని, సెటిల్‌మెంట్ రిస్క్‌లు ఏర్పడతాయన్నారు.

## భారత్ వృద్ధి 6.8 శాతం..
### అంచనాల్ని పెంచిన మూడీస్



**న్యూఢిల్లీ :** అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ ప్రస్తుత 2024 క్యాలెండర్ సంవత్సరానికి భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు అంచనాల్ని 6.8 శాతానికి పెంచింది. గతంలో ప్రకటించిన అంచనా 6.1 శాతంగా ఉన్నది. పటిష్ఠమైన ఆర్థిక గణాంకాలు వెలువ డుతున్నాయని, జీ-20 దేశాల్లోకెల్లా భారత్ వేగవంతమైన వృద్ధిని సాధిస్తుందని మూడీస్ అనుబంధ సంస్థ మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ పేర్కొంది. 2025 సంవత్సరంలో 6.4 శాతం వృద్ధిని ప్రదర్శించవచ్చని అంచనా వేసింది. 2023 క్యాలెండర్ సంవత్సరం నాల్గవ త్రైమాసికంలో జీడీపీ 8.4 శాతం వృద్ధిచెందడంతో పూర్తి క్యాలెండర్ సంవత్సరంలో ఇది 7.7 శాతానికి చేరింది.
ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 8.2 శాతం, జూలై-సెప్టెంబర్ మూడు నెలల కాలంలో 8.1 శాతం చొప్పున వృద్ధిచెందిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం మౌలిక సదుపాయాలకు ఖర్చుచేయడం, తయారీ రంగం కార్యకలాపాలు మెరుగుకావడంతో 2023లో వృద్ధి జోరందుకుందని మూడీస్ వివరించింది. సెప్టెంబర్-డిసెంబర్‌లో కనపర్చిన వృద్ధివేగం 2024 మార్చి త్రైమాసికంలోకి విస్తరిస్తుందన్న సంకేతాలు కన్పిస్తున్నాయన్నది.

# భారత్ మార్కెట్లో బీవైడీ సీల్‌ఈవీ ఆవిష్కరణ..
# 3.8 సెకన్లలో 100 కి.మీ స్పీడ్..!

**న్యూఢిల్లీ :**ప్రముఖ కార్ల తయారీ సంస్థ బీవైడీ ఇండియా తన ఈవీ కారు సీల్ మంగళవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. గతేడాది ఆటో ఎక్స్ పోలో డిజైన్ ప్రదర్శించినా ఆవిష్కరణ ఆలస్య మైంది. రెండు బ్యాటరీ ప్యాక్ ఆప్షన్లలో బీవైడీ సీల్ లభిస్తుంది. 61.44 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ గల కారు డైనమిక్ రేంజ్, 82.56 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్‌తో ప్రీమియం రేంజ్, పెర్ఫార్మెన్స్ రేంజ్ వేరియంట్లలో అందుబాటులో ఉంది. రూ.1.25 లక్షల టోకెన్ సొమ్ము చెల్లించి కారు బుక్ చేసుకోవచ్చు.డైనమిక్, ప్రీమియం రేంజ్ వేరియంట్ కార్లు రేర్ వీల్ డ్రైవ్ పవర్ ట్రైన్, పెర్ఫార్మెన్స్ రేంజ్ వేరియంట్ ఆల్ వీల్ డ్రైవ్ పవర్ ట్రైన్ ఆప్షన్లతో వస్తున్నది. మూడు వేరియంట్లూ వేర్వేరు స్థాయి పవర్ ఔట్‌పుట్ వెలువరిస్తాయి. డైనమిక్ రేంజ్ రూ.41 లక్షలు, ప్రీమియం రేంజ్ రూ.45.55 లక్షలు, పెర్ఫార్మెన్స్ రేంజ్ రూ.53 లక్షలు పలుకుతుంది. డైనమిక్ రేంజ్ కారు ఇంజిన్ గరిష్టంగా 201 బీహెచ్పీ విద్యుత్, 310 ఎన్ఎం టార్క్, ప్రీమియం రేంజ్ 308 బీహెచ్పీ విద్యుత్, 360 ఎన్ఎం టార్క్ వెలువరిస్తాయి.డైనమిక్ రేంజ్ సింగిల్ చార్జింగ్‌తో 510 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. 7.5 సెకన్లలో గంటకు 100 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. ప్రీమియం రేంజ్ కారు 5.9 సెకన్లలో గంటకు 100 కి.మీ వేగం అందుకుంటుండగా, సింగిల్ చార్జింగ్‌తో 650 కి.మీ దూరం ప్రయాణించే సామర్థ్యం కలిగి ఉంటుంది. పెర్ఫార్మెన్స్ వేరియంట్ సింగిల్ చార్జింగ్‌తో 580 కి.మీ దూరం ప్రయాణించే సామర్థ్యం కలిగి ఉండగా, 3.8 సెకన్లలోనే గంటకు 100 కి.మీ వేగంతో దూసుకెళ్తుంది.బీవైడీ సీల్ ఈవీ కారు నాలుగు కలర్స్ -అరోరా వైట్, కాస్మోస్ బ్లాక్, అట్లాంటిస్ గ్రే, ఆర్కిటిక్ బ్లూ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. త్రీ-స్పోక్ మల్టీ ఫంక్షన్ స్టీరింగ్ వీల్, డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే, టచ్‌స్క్రీన్




ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, పనోరమిక్ సన్ రూఫ్, 360 డిగ్రీ కెమెరా, వెంటిలేటెడ్ సీట్స్, వైర్ లెస్ చార్జింగ్ ఫెసిలిటీ, లెవెల్ 2 అడాస్ సిస్టమ్ తదితర ఫీచర్లు ఉంటాయి.

# మిడ్ రేంజ్ స్మార్ట్ ఫోన్ లావా బ్లేజ్ కర్వ్ 5జీ ఆవిష్కరణ..

## ఇవీ స్పెషిఫికేషన్స్..!

**న్యూఢిల్లీ :** ప్రముఖ దేశీయ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ లావా ఇంటర్నేషనల్ భారత్ మార్కెట్లోకి తన లావా బ్లేజ్ కర్వ్ 5జీ ఆవిష్కరించింది. రెండు రంగుల ఆప్షన్లతో వస్తున్న లావా బ్లేజ్ కర్వ్ 5జీ ఫోన్ ఒక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 7050 ఎస్వోసీ చిప్‌సెట్ ప్రాసెసర్‌తో పని చేస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తోపాటు 6.67-అంగుళాల 3డీ కర్వ్‌డ్ డిస్‌ప్లే, 64-మెగా పిక్సెల్స్ సెన్సర్‌తోపాటు ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ కలిగి ఉంది. డోల్బీ అట్మోస్ పవర్డ్ స్టీరియో స్పీకర్లు, 33 వాట్ల చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ కలిగి ఉంది.లావా బ్లేజ్ కర్వ్ 5జీ ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.17,999, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.18,999లకు లభిస్తాయి. ఐరన్ గ్లాస్ విరిడియాన్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ఈ నెల 11 మధ్యాహ్నం 12 గంటలకు అమెజాన్, లావా ఈ-స్టోర్, ఇతర రిటైల్ ఔట్‌లెట్లలో అందుబాటులో ఉంటుంది.లావా బ్లేజ్ కర్వ్ 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 13 వర్షన్‌పై పని చేస్తుంది. ఆండ్రాయిడ్ 14తోపాటు మూడేండ్ల వరకూ త్రైమాసికానికోసారి సెక్యూరిటీ అప్ డేట్స్ అందిస్తుంది. 6.67 అంగుళాల ఫుల్ హెచ్డీం (1080ఐ2400 పిక్సెల్స్) 3డీ కర్వ్‌డ్ అమోలెడ్ డిస్ ప్లే విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ కలిగి ఉంటుంది. హెచ్‌డీఆర్, హెచ్‌డీఆర్ 10, హెచ్‌డీఆర్ 10ం, వైడివైన్ ఎల్1లకు మద్దతుగా ఈ డిస్ ప్లే ఉంటుంది. వర్చువల్ ర్యామ్ ఫీచర్ ద్వారా 16 జీబీ వరకూ పెంచుకోవచ్చు.ఎల్ఈడీ ఫ్లాష్‌తో ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ గల లావా బ్లేజ్ కర్వ్ 5జీ ఫోన్‌లో 64-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ విత్ సపోర్ట్ ఫర్ ఎలక్ట్రానిక్



ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఈఐఎస్), 8-మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ కెమెరా, 2-మెగా పిక్సెల్ మాక్రో సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32-మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా విత్ స్క్రీన్ ఫ్లాష్ ఉంటాయి. లావా బ్లేజ్ కర్వ్ 5జీ (%ఖుఖు దీశ్రీఖఓవ జబతీజవ 5+%) ఫోన్ 5జీ, 4జీ, బ్లూటూత్ 5.2, ఎఫ్ఎం రేడియో, వై-ఫై 802.11ఏ/ బీ/ జీ/ ఎన్ / ఏసీ/ ఏఎక్స్, ఓటీజీ, 3.5 ఎంఎం ఆడియో జాక్, యూఎస్బీ టైప్ సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది.

# మస్క్ ఔట్.. ప్రపంచ కుబేరుడిగా అవతరించిన జెఫ్ బెజోస్

**న్యూఢిల్లీ :** అమెరికన్ టైకూన్, టెస్లా అధినేత, ట్విట్టర్ బాస్ ఎలాన్ మస్క్ మరోసారి ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడి హోదాను కోల్పోయారు. ఆయన స్థానంలో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ ప్రపంచ నంబర్ 1 కుబేరుడిగా అవతరించారు.
బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచీ ప్రకారం.. సోమవారం నాడు టెస్లా కంపెనీ షేర్ల విలువ ఏకంగా 7.2 శాతం క్షీణించడంతో మస్క్ సంపద విలువ 197.7 బిలియన్ డాలర్లకు తగ్గింది. దీంతో 200.3 బిలియన్ డాలర్ల సంపదతో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ ప్రపంచ సంపన్నుల జాబితా టాప్ ప్లేస్‌లోకి చేరాడు. గత 9 నెలల వ్యవధిలో ప్రపంచ సంపన్నుల జాబితాలో మస్క్ రెండో స్థానానికి పడిపోవడం ఇదే తొలిసారి.ఇక జెఫ్ బెజోస్ 2021 తర్వాత ప్రపంచ నంబర్ 1 స్థానంలో నిలవడం ఇదే తొలిసారి. 2017లో ఆయన తొలిసారి మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌ను అధిగమించి నంబర్ 1 స్థానంలో నిలిచారు. అయితే 2021లో టెస్లా షేర్లు క్రమంగా బలపడటంతో మస్క్ సంపద అమాంతం పెరిగిపోయింది. దీంతో బెజోస్ వెనుకబడ్డారు. తిరిగి మళ్లీ ఇప్పుడే అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. మరోవైపు ఫ్రాన్స్‌కు చెందిన లగ్జరీ వస్తువుల ఉత్పత్తి లూయిస్ విట్టాన్ కంపెనీ ఎల్వీఎంహెచ్ అధినేత బెర్నార్డ్ ఆర్నాల్ట్ 197.5 బిలియన్ డాలర్ల నికర సంపదతో ప్రపంచ సంపన్నుల జాబితాలో మూడో స్థానంలో నిలిచారు.



## మార్కెట్ల రికార్డుల హోరు.. గరిష్ఠ స్థాయికి సూచీలు

**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్లు రికార్డుల మీద రికార్డులు బద్దలు కొడుతున్నాయి. తీవ్ర ఒడిదుడుకుల మధ్య ప్రారంభమైన సూచీలకు ఎనర్జీ బ్యాంకింగ్ షేర్ల మద్దతుతోపాటు ఈ ఏడాదికిగాను భారత్ అంచనాలకుమించి రాణించనున్నట్లు మూడీస్ వెల్లడించడంతో మదుపరుల్లో ఉత్సాహాన్ని నింపింది. దీంతో ఇరు సూచీలు ఆకాశమే చారిత్రక గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఈ ఏడాది మూడో త్రైమాసికంలో భారత్ 8.4 శాతం వృద్ధిని సాధించిన విషయం తెలిసిందే. దీంతో 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 66.14 పాయింట్లు అందుకొని చారిత్రక గరిష్ఠ స్థాయి 73,872.29 పాయింట్లకు చేరుకున్నది. ఇంట్రాడేలో సూచీ 183.98 పాయింట్లు ఎగబాకి 74 వేల పాం ఇంట్ల దిశలో పయనించింది. మరో సూచీ నిఫ్టీ 27.20 పాం ఇంట్లు అందుకొని ఆల్‌టైం హైకి 22,405.60 పాయింట్లకు చేరుకున్నది. ఇంట్రాడేలోనూ 22,440.90 పాయింట్లు అందుకున్నది. ఐటీ, ఎఫ్ఎంసీజీ, వాహన రంగ షేర్లను విక్రయించిన మదుపరులు..ఇదే సమయంలో బ్యాంకింగ్, ఎనర్జీ, ఫార్మా రంగ షేర్లను ఎగబడి కొనుగోళ్లు జరపడంతో సూచీలు రికార్డు స్థాయికి చేరుకోవడానికి దోహదపడ్డాయి.




తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం.

# సినిమా

మంగళవారం, మార్చి 26 2024







## ఖిలాడి బ్యూటీకి గుంటూరు కారం ఐటెం..!

సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబోలో రూపొందుతున్న గుంటూరు కారం సినిమా సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ సినిమా లో హీరోయిన్ గా శ్రీలీల నటిస్తుండా, రెండో హీరోయిన్ గా మీనాక్షి చౌదరి నటిస్తున్నట్లు ఇప్పటికే అధికారికంగా క్లారిటీ ఇవ్వడం జరిగింది. ఇక గుంటూరు కారం సినిమాలో ఒక మాస్ ఐటెం సాంగ్ ఉంటుందని మొదటి నుంచి కూడా ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాలో హీరోయిన్ గా నటించాల్సిన పూజా హెగ్డే ఛాన్స్ మిస్ చేసుకున్న విషయం తెల్సిందే. హీరోయిన్ గా ఛాన్స్ మిస్ చేసుకున్న పూజా హెగ్డే కి ఐటం సాంగ్ ని చేసే ఛాన్స్ ఇస్తారనే వార్తలు వచ్చాయి. గుంటూరు కారం లో పూజా హెగ్డే ఐటెం సాంగ్ చేయడం లేదని.. ఆ పాటలో ఖిలాడి బ్యూటీ డింపుల్ హయతి కనిపించబోతుందని యూనిట్ సభ్యుల ద్వారా విశ్వసనీయ సమాచారం అందుతోంది. ఐటం సాంగ్స్ కి డింపుల్ పెట్టింది పేరు అన్నట్లుగా ఈ మధ్య కాలంలో మారింది. అందుకే త్రివిక్రమ్ ఆమెను ఎంపిక చేశారనే వార్తలు వస్తున్నాయి. థమన్ స్వరపర్చిన మాస్ ఐటం సాంగ్ లో మహేష్ బాబు మరియు డింపుల్ హయతి ల డాన్స్ సినిమాలో ప్రధాన ఆకర్షణగా ఉంటుందని యూనిట్ సభ్యుల ద్వారా తెలుస్తోంది. సంక్రాంతికి రాబోతున్న అన్ని సినిమాల్లోకి గుంటూరు కారం సినిమాకు ఎక్కువ హైప్ క్రియేట్ అయ్యింది. అందుకే ఏ విషయంలో కూడా ఛాన్స్ తీసుకోకుండా త్రివిక్రమ్ ప్లాన్ చేస్తున్నాడు. మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబోలో గతంలో వచ్చిన అతడు మరియు ఖలేజా సినిమాల ఫలితాలు నిరాశ పరిచిన కూడా.. ఇన్నాళ్ల తర్వాత వీరి కాంబోలో రాబోతున్న సినిమా పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అలాంటి క్రేజీ సినిమాలో డింపుల్ హయతి ఐటం సాంగ్ చేయబోతున్న నేపథ్యంలో ఆమె కెరీర్ కచ్చితంగా యూటర్న్ తీసుకునే అవకాశాలు ఉన్నాయనే టాక్ వినిపిస్తోంది.



## రెడ్ హాట్ చెమటలు పట్టిస్తోన్న మాళవిక

ముంబై బ్యూటీ మాళవికా మోహనన్ టాలీవుడ్ లో ఇంకా లాంచ్ అవ్వలేదు. కానీ అమ్మడు ఇన్ స్టా అభిమా నులు బాగా సుపరిచితురాలే. ఎప్పటికప్పుడు సెగలు పుట్టించే ఫోటోలతో కుర్రాళ్లని ఆకర్షిస్తుంది. నాలో వేడిని చూడండి అంటూ మత్తెక్కించే భంగిమలతో కనికట్టు చేసేస్తుంది. తాజాగా మరో హాట్ ఫోటోతో నెట్టింట రచ్చ షురూ చేసింది. ఇదిగో ఇక్కడిలా అమ్మడు టోన్డ్ బాడీ లుక్ లో మంటలు పుట్టించే పని పెట్టింది. ఆయిల్ పూసిన శరీరంపై ఎరుపు వర్ణం ఔట్ ఫిట్ ధరించి...తడిచిన కురుల్ని అలా గాలికి వదిలేసి? సొగసు చూడతరమా? అనిపిస్తుంది. ఇక అమ్మడి కిల్లర్ లుక్ కి అయితే స్టన్ అవ్వాల్సిందే. ఆ రేంజ్ లో మత్తెక్కించేస్తోంది. టాప్ టూ బాటమ్ అమ్మడు స్కిన్ షోతో 360 డిగ్రీస్ లో ఆకట్టుకుంటుంది. ప్రస్తుత ఈఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. కుర్రకారు హాట్ కామెంట్లకు ఏమాత్రం కొదవలేదు. ఎవరి స్టైల్లో వారు చెలరేగుతున్నారు. టాలీవుడ్ లో డెబ్యూ కి ముందే సొగసరి తెలుగింట ఫేమస్ అయిపో తుంది. సినిమాలు చేసి సక్సెస్ అయితే ఫాలోయింగ్ ఇంకే రేంజ్ లో ఉంటుందో ఊహకే అందదు. ఈ బ్యూటీ తొలుత మాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. అటుపై కన్నడ..హిందీలోనూ సినిమాలు చేసింది. అయితే పేరొచ్చింది మాత్రం కోలీవుడ్ చిత్రాలతోనే. తొలుత సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన %--%పేట%--% లో ఛాన్స్ అందుకుంది. ఆ తర్వాత విజయ్ నటించిన %--%మాస్టర్%- మూవీలో విభిన్న పాత్రలో కనిపించింది. కానీ రెండు సినిమాలు అమ్మడికి అనుకున్నంత గుర్తింపును తీసుకురాలేదు. స్టార్ హీరోల చిత్రాల్లో భాగమైం అన్న ఇమేజ్ తప్ప సక్సెస్ పడలేదు. ఈనేపథ్యంలో సక్సెస్ సైతం అంతే అనివార్యమైంది. అయితే లక్కీగా చియాన్ విక్రమ్ సరసన ప్రతిష్టాత్మక చిత్రం %--%తంగలాన్%--% లో ఛాన్స్ అందుకుంది. ఆశలన్నీ ఈ సినిమాపైనే ఉన్నాయి. ఈ సినిమాపై భారీ అంచనాలున్న సంగతి తెలిసిందే.



## మరీ ఇంత అందంగా ఉంటే ఎట్లా రాధిక

మెహబూబా సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నేహా శెట్టి. మొదటి సినిమా నిరాశ పరిచినా కూడా సందీప్ కిషన్ తో కలిసి గల్లీ రౌడీ సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఆ తర్వాత అఖిల్ అక్కినేని హీరోగా నటించిన మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్ సినిమాలో కీలక పాత్రలో కనిపించింది. మొటి మూడు సినిమాలు కూడా నిరాశ పరిచిన కూడా అదృష్టం కొద్ది డీజే టిల్లు సినిమాతో ఈ అమ్మడికి సూపర్ హిట్ దక్కింది. ఆ సినిమాలో ఈమె పోషించిన రాధిక పాత్ర ను ఇప్పటికి జనాలు తలుచుకుంటూ ఉన్నారు అంటే ఆ పాత్ర ఎంతగా హిట్ అయిందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో అంతకు మించిన జోరును కనబర్చుతూనే ఉ ంటుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు అందమైన ఔట్ ఫిట్ లో చాలా అందంగా కనిపిస్తూ కుర్రకారుకు మత్తెక్కిస్తోంది. అన్ని వర్గాల వారిని ఈ అమ్మడు అలరిస్తూ ఉంది. సోషల్ మీడియాలో ఈమె షేర్ చేసే ఫోటోలు వీడియోలు బోల్డ్ నెస్ లో శృతి మించకుండా, ఒక మోస్తరు అన్నట్లుగా ఉంటూనే చాలా అందంగా రాధిక అలియాస్ నేహా శెట్టి కనిపిస్తోంది. ఈ రేంజ్ లో అందంగా సింపుల్ గా కనిపించడం కేవలం ఈ అమ్మడికే సాధ్యం అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Fiat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Edil Kapra, Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35658720, RNI Reg NO: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written